Regd No. N. 45 / M. 3813

వెల ఒక అణా

102602

గోలకొండ డైరీ
అయిపోవచ్చినవి
వెల
౧ రూపాయి

గోలకొండపత్రిక

ప్రతి సోమ గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

హిందువుల పండుగలు
కర్త
సు. ప్రతాపరెడ్డి
౩౦౦ పుటలు ౫ పటాలు
వెల ౧ రూ॥ మాత్రమే.
మేనేజరు గోలకొండపత్రిక

సంపుటము ౧౬ ★ హైద్రాబాదు, దక్కన్. శా. శ. ౧౮౬౩ వృషసం॥ర భాద్రపద శు॥ ౧౧ (౨౬-౧౧-౧౩౫౧ ఫ.) సోమవారము. ★ సంచిక ౩౪

ఇరానులో బ్రిటను రష్యాల సేనల ప్రవేశం

అక్కడి జర్మనులను తొలగించుటయే ఉద్దేశ్యము

ఇరాను మంత్రివర్గపు రాజీనామా

ఇరానులో ముఖ్యపరిశ్రమలు, రైల్వేలు మున్నగువాటిలో ముంచిఉద్యోగములందు జర్మనులు అనేకులు చేరియున్నారనియు, వారలు ఇరానులో అధికారప్రాబల్యమును పొంది పొంచుచున్న తమ సామ్రాజ్యభాగమగు ఇండియాపైకి దూకగలరనియు, అందువల్ల వారలనందరిని వెడలగొట్టవలెనని యు బ్రిటీషు ప్రభుత్వమువారు ఇరాను ప్రభుత్వము వారిని ఆనేకవారములనుండి కోరుచు చేయుచున్నారు, ఇరాను ప్రభుత్వమువారు తాము తటస్థముగా నుండదలచినారు కాబట్టి ప్రత్యేకముగా ఒకవిదేశము వారిని తమ రాజ్యమునుండి వెడలగొట్టుటకు పూనుకొనజాలమని జవాబిచ్చుచు, బ్రిటీషువారి సంతృప్తికొరకై కొందరు జర్మనులనుపంపించివేయగలమని తెలిపి, కొందరిని పంపించివేసిరే గాని అంతమాత్రమున బ్రిటీషువారికోరిక సుతీర్చలేదు ఇరాను రష్యాయొక్క దక్షిణపు సరిహద్దు నానుకొని యున్నది. అందువల్లజర్మనులు ఇరానులో అధికారప్రాబల్యముపొందినచో దక్షిణమునుండి రష్యామీద ఒత్తిడిచేయుగలరని రష్యావారిభయము. కాబట్టి రష్యావారును బ్రిటిషువారితో పాటు ఇరాను ప్రభుత్వమును ఇరానుదేశములోనిజర్మనులను పంపించివేయుటకై కోరియుండిరి. రష్యావారు ఆగష్టు ౧౨, ౧౫, ఆగష్టు ౧౬వ తేదీలలో ఇట్లు మూడుసారులు ఇరాను ప్రభుత్వమునకు లేఖలను పంపించియుండిరి. ఇరాను ప్రభుత్వమువారు బ్రిటీషు ప్రభుత్వమువారికిచ్చినట్టి జవాబులనే రష్యావారికికూడనిచ్చిరి. ఈవిధముగా బ్రిటను, రష్యాలకోరికలను ఇరానుతీర్చనందువల్ల ఆ రెండు దేశాల ప్రభుత్వములను ఇరానులోనికి తమతమ సేనలనుపంపించుటకు నిశ్చయించి తమతమసేనలు ఇరానులోనికి ప్రవేశించుచున్నట్లుగా ఆగష్టు ౨౫వ తేదిన ఇరాను ప్రభుత్వమునకు తెలియబరచినవి, ఆ తెలియబరచుటలో బ్రిటను, రష్యాలు తమకు ఇరాను రాజ్యాక్రమణము చేసుకొనే ఉద్దేశ్య మెంతమాత్రము లేదని తెలిపినవి—

రష్యాసేనలు రష్యాలో దక్షిణమున కాకేసస్ ప్రాంతమునుండియు ఉత్తరఇరానులోనికి, బ్రిటీషుసేనలు ఇరాకునుండి దక్షిణ ఇరానులోనికిని ఆగష్టు ౨౫వ తేదిన ప్రవేశించినవి. భారతదేశపు సేన ఆ జనరల్ సెర్ (?) గారి ఆధిపత్యమున బెలుచిస్థానమునుండి దక్షిణ ఇరానులోకి అదేరోజు ప్రవేశించినవి. పర్షియా సముద్రం మీదుగా కొన్ని బ్రిటిషుసేనలువచ్చి ఇదేరోజు దక్షిణఇరానులో బందర్ షాపూరు గా దిగెను. ఈబందరు షాపూరు ఇరాకు సరిహద్దుకు ౩౦ మైళ్ళదూరములోనున్నది—

బ్రిటీషుసేనలను అక్కడక్కడ ఇరానుసేనలు ప్రతిఘటించినవి. కానిగొప్ప ప్రతిఘటన ఏమియు లేనందువల్ల బ్రిటీషుసేనలు సులభముగానే ముందుకు నడువగలిగెను. బ్రిటీషుసేనలును, భారతీయసేనలును మూడుపాయలుగా ఇరానులో ప్రవేశించెను. ఒకటి ఖానాఖిన్ అనుచోట ఇరానులో ప్రవేశించెను. ఇక్కడ పెట్రోలు ఉత్పత్తి గలదు. ముందుగా ఆ పెట్రోలు శత్రువులకు చిక్కకుండచేయుట ఇక్కడి ప్రవేశమువల్ల ముఖ్యలాభము. రెండవపాయ ఖుర్రాంషహర్ ముఖద్వారమువద్దనుండి ఖుర్రాంషహర్ అనుచోట ఇరానులో ప్రవేశించినది. ఇక్కడికి ౧౦ మైళ్ళలోనే చాలముఖ్యమైన మంచిరోడ్డు ఒకటి పోవుచు. ఈరోడ్డువలనైనచో షాట్ ఎల్ అరబ్ అనుచోటు చిక్కినట్లే. మూడవపాయ అబాదను వద్ద ప్రవేశించెను, ఇక్కడ పెట్రోలు శుద్ధిచేయు కర్మాగారమున్నది. కొన్ని బ్రిటీషు సేనలు సముద్రం మీదుగా బందర్ షాపూరులో దిగెనని చెప్పియుంటిని. కుస్థము ఇరాను మీదుగాపోవు ఒక రైలు దారి అంతమగుచోటు—

అబాదన్ వద్ద బ్రిటీషుసేనలను ఇరానుసేనలు కొద్దిగా ప్రతిఘటించెను. కాని బ్రిటీషువారిసేనలు ఆ దీవినుండి ఇరానుసేనలను తరిమివేయగలిగెను. ఖానాఖిన్ రంగంలో జిలాన్ ఆక్రమించబడెను. సార్ ఇపుల్ జహాబ్ (?) షాయీకర్ కు ముదుర్గము పై బ్రిటీషు సేనలునడుచుసాగెను. బందరుషాపూరువద్ద బ్రిటీషు సేనలు రేవులోదిగునపుడు జరిగినప్రతిఘటనలో ఇరానునౌకాధిపతి బేయెండరీ గారు మరణించిరట ఇరానువారి రెండుఓడలు ముంచివేయబడినవి. నాలుగుఓడలు పట్టుకొనబడినవి అక్కడనుండిన జర్మను ఇటాలీయనౌకలు ఏడు బ్రిటీషువారిచే పట్టుకొనబడినవి, ఈవిధముగా ఇరానుసముద్రములో శత్రునౌకలులేకుండ చేయబడెను. బందర్ షాపూరు. హోర్రాం షహర్ సుతేమాన్ మూ, ఖానర్ షేక్ అనుచోటులన్నియు బ్రిటీషుసేనలవశమయ్యెను, ఖొర్రాం షహర్ కు పడమటన షెత్ ఎల్ అరబ్ నది నానుకొని అబాదన్ వరకు ఉండే ప్రదేశమంతయు బ్రిటీషు సేనలవశమయ్యెను. కారూన్ నదిమీద నౌకలు పట్టిపోటును (?) బ్రిటీషువారాక్రమించుకొనబోయిరి మును అబాదన్ కును మధ్య అనదిమార్గమును వశపరచుకొనిరి. హాఫ్ట్ ఖేల్ ప్రాంతములో పెట్రోలు కంపెనీ ఉద్యోగులరక్షణకై విమానాలలో బ్రిటిషుసేనలుదిగెను. ఇట్లు బందర్ షాపూరుకు ౫ మైళ్ళ దూరములోనుండే బందరుషాపూరువద్ద బ్రిటిషు ప్రజలను అరెస్టుచేసెదమని బెదరించుచుండుటచే బందర్ షాపూరుకు మరికొన్ని బ్రిటీషు సేనలు పంపబడినవి—

ఖానాఖిన్ నుండిపోయి జిలానుపట్టు కొన్న బ్రిటీషుసేనలు ఆగస్టు ౨౭ వ తేదిన షాహాబాదును, అక్కడినుండి ౧౫ మైళ్ళదూరములోనుండు అలియాబాదును ఆక్రమించుకొని జులాము తూర్పువనుండే ౨౦౦౦ ఇరానుసేనలను తరిమివేసెను.

ఇకరష్యాసేనలగమనము చూతము. ఆగస్టు ౨౬వ తేదిన రష్యావారిసేనలు ఉత్తరఇరానులో రైలుదారి ప్రారంభమగునట్టియు గొప్పవ్యాపారకేంద్రమైనట్టియు తాబ్రిజ నగరమును, దానికితూర్పున ఆర్డబిల్ ను, పడమటదిక్కును ఆక్రమించినవి. ౨౭ వ తేదిన ఖొయ్ మారండ్, ఆర్డబిల్, హైలిర్ పట్టణములను వశపరచుకొనినవి. ౨౮వ తేదిపాటికి టాబ్రిజుకు ఆగ్నేయదిశలో ౫౦ మైళ్ళదూరంలోనుండు తుర్కామంచాయి అనుచోటికిచేరెను.

రష్యాసేనలు ఉత్తరంనుండి దక్షిణదిక్కుగాను, బ్రిటీషుసేనలు దక్షిణమునుండి వాయవ్యదిక్కుగాను ప్రయాణము చేయుచు ఇరానులోనికొంతభాగమును ఒకరు మరికొంతభాగమును ఇంకొకరు ఆక్రమించవచ్చును—

బ్రిటీషువారు ఇరాను ప్రజలయెడ తమకు సద్భావమున్నదని చూపుటకై, ఇదివరలో జర్మనీవారు ఇచ్చెదమన్న ఋణాలివ్వకున్నందువలననడి ఈసంవత్సరం పండినఇరానుపంటనంతయు ఇరానుప్రభుత్వము జర్మనులకు అమ్మివేయగా ఈ సెప్టెంబరు ౧౫ తారీఖువరకుమాత్రమే ప్రజలకు సరిపోవు ధాన్యము దేశంలోనుండుటవల్ల కలిగే కష్టమును తప్పించుటకు, బ్రిటీషువారు ఇరాకునుండి తమసేనలాక్రమించిన ఇరానీయప్రదేశానికి ౫౦౦ టన్నుల గోధుమలను పంపించుటకు సైనికాధికారుల కాజ్ఞనిచ్చినారని వార్తవచ్చినది—

ఇక ఇరాను ప్రభుత్వమువారిచర్యలేమి? కొద్ది కొద్దిగా బ్రిటిషుసేనలను ఇరానుసేనలు ప్రతిఘటించినసంగతి చూచియేయున్నాము, ఇరానులోప్రజలనందరిని సేనలో బలవంతముగ చేర్పించుటకై ప్రభుత్వమువారాజ్ఞాపించినట్లు ఒక వార్తవచ్చినది ఇరానురాజా గారు రాజీరాయబారాలు ప్రారంభించినట్లు ఇంకొకవార్తవచ్చినది— ఆగష్టు ౨౫వ తేదినఉదయము ఇరానులోని బ్రిటిషు, రష్యా ప్రభుత్వాలరాయబారులు ఇరానువిదేశాంగ మంత్రి నిదర్శించి తమతమసేనలు ఇరానులోప్రవేశించుచున్నవని తెలియచేసి వెళ్ళిపోవునప్పుడు వారినితమ వద్దకువచ్చి కలిసిమాట్లాడవలెనని ఇరానురాజాకోరెను—ఆదేప్రకారమువారుజాం౧౦గంటలవేళ వారలు ఇరానురాజా గారినిదర్శించిరి ఏమిమాట్లాడిరో తెలియదు, ౨౭వ తేదినాడు ఇరాను పార్లమెంటు ఆసాధారణసమావేశంలో ప్రధానమంత్రి ఉపన్యసించుచు బ్రిటను, రష్యాలసంతృప్తికై ఇరాను ప్రభుత్వమువారు కొందరుజర్మనులను వెళ్లగొట్టుటకంగీకరించి తర్వాతతరుసగా మరికొందరిని వెళ్లగొట్టుటకు సిద్ధపడినను బ్రిటను, రష్యాలతృప్తిపడక బెదరింపుచర్యలకే పూనుటసరిగాలేదని విమర్శించి, ఇపుడేర్పడినపరిస్థితి నెదుర్కొనుటకై తగినఏర్పాట్లు చేయబడినవనిచెప్పిరి— ౨౭వతేది నాటికే ఇరానుమంత్రివర్గము రాజీనామానిచ్చినట్లు వార్తవచ్చినది— ౨౭వతేదిరాత్రి ఇరానురాజా గారు ఎవరో చాలకొద్దిమంది అత్యవసరమైనజర్మను నిపుణులను తప్పక్కిన వారలనందరిని వెడలగొట్టెదమనియు, ఆకొద్దిమందికితగిన ఇరానీయులచిక్కగానే వారలనుకూడ తరిమివేసెదమనియు బ్రిటీషువారికి తెలియజేసినట్లు వార్తవచ్చినది.

జర్మనీవారు ఇరానులోనిజర్మను స్త్రీలను, శిశువులను తుర్కీగుండాపోనీయవలెనని తుర్కీవారిని అడిగినట్లుగా తెలియుచున్నది— తుర్కీలోజర్మను రాయబారియగు వాన్ పేపన్ గారు ఆగష్టు ౨౭వ తేదిన బొస్ఫరస్ నుండి అంకారకువచ్చి తుర్కీ విదేశాంగమంత్రితో సంభాషించదలచియున్నారు. వాన్ పేపన్ గారు చాల మందముగా పనిచేయుచున్నారని నాజీపార్టీవారిలో చాలమందికి ఆక్షేపణగలిగియుండుటచే వారినితొలగించి వేరొకరినినియోగింతురని ఒకవదంతి గానున్నది—ఆగస్టు ౨౭వ తేదిన తుర్కీలోని బ్రిటిషు, రష్యారాయబారులు సారజోగ్లు గారిని దర్శించి సంభాషించిరి—తుర్కీ, ఈజిప్టు, సిరియా మున్నగు మహమ్మదీయరాజ్యాల క్షేమావసరాలకు ఇరానులో చర్యవల్ల ఎట్టివిఘాతము గాని కలిగించమని బ్రిటీషువారు ఆరాజ్యాల ప్రభుత్వాలకు నచ్చచెప్పుకొనినారు ఆగస్టు ౨౭వ తేదిన తుర్కీ విదేశాంగమంత్రితో అక్కడి బ్రిటీషు రాయబారియు, రష్యారాయబారియు, అమెరికా రాయబారియు సంభాషించిరి. బ్రిటీషు రాయబారి తుర్కీ విదేశాంగమంత్రితో కలిసి తుర్కీ అధ్యక్షునికూడ దర్శించిరి.

కడపటి వార్త

వైరతీయు (?) ఆగస్టు ౨౮వ తేదిన ఇరానులో క్రొత్తమంత్రివర్గము ఫరూఘీ గారి ప్రధానిత్వమున ఏర్పడి, ప్రపంచమునకు ఇరాను, శాంతిప్రియమైనదేశమని చాటుటకై ఇపుడు బ్రిటీషు, రష్యాను సేనలను ఇరానుసేనలు ప్రతిఘటించుట మానవలెనని నిశ్చయించెను. ఈసంగతిని క్రొత్త ప్రధాని ఇరాను పార్లమెంటులో వెల్లడించగా అది ఏకగ్రీవముగ ఆమోదించబడినది—ఇరాను ఇరుగుపొరుగునున్న రెండుగొప్పరాజ్యాలతో (బ్రిటను అని అర్థముకాబోలు) మైత్రిగానుండుటకు తగిన చర్యలు గైకొనబడునని కూడ ప్రధాని గారు పార్లమెంటు సూచించిరి.

ఆస్ట్రేలియా క్రొత్తమంత్రివర్గము

ఇటీవల ఆస్ట్రేలియా ప్రధాని మెంజీస్ గారు ఆదేశమునుండి లండనుకుపోవుటకు ఆస్ట్రేలియా పార్లమెంటులోని లేబర్ పార్టీవారు ప్రాతికూల్యము గలిగియుండుటచే, వారి ప్రాతికూల్యము తొలగించుకొనుటకై మెంజీస్ గారు లేబర్ ప్రతినిధులను మంత్రివర్గములో చేర్చుటకై కోరవలెను. లేబర్ పార్టీవారు ఇపుడుండే మంత్రివర్గము రాజీనామానిచ్చి లేబర్ పార్టీ మంత్రివర్గ మేర్పడుటకు అవకాశమీయవలెనని కోరిరట. తర్వాత ఇప్పటి మంత్రివర్గములో మంత్రులు ఏపార్టీలకు చేరినవారలో ఆపార్టీ సమావేశమైనాలోచించి లేబర్ పార్టీ వారికోరికను మన్నింపజాలమని తీర్మానించిరి ఈ సంగతిని ప్రధాని లేబర్ పార్టీ నాయకునికి తెలియజేసెను తర్వాత మెంజీసు గారు తనవిషయంలో ప్రజలలోను పత్రికలలోను చాలభాగము అసంతృప్తి కలిగియున్నదని ఒప్పుకొని తనప్రధానిత్వముక్రింద మంత్రివర్గము సాగజాలదని నిశ్చయించుకొని ఆగస్టు ౨౯వ తేదిన ఉదయమే రాజీనామానిచ్చిరి తర్వాత మంత్రివర్గపు పార్టీలవారందరును కలిసి ఫాడెన్ గారిని ప్రధానిగ ఎన్నుకొనిరి. ఫాడెన్ గారు అవాడే ప్రధాని అధికారము స్వీకరించిరి— మెంజీస్ గారు క్రొత్త మంత్రివర్గములో నుండి పని చేయుటకిష్టపడిరి.

సర్ హైదరీగారికి వేతనము

మ. ము. వ. నిజాంగారి ఫర్మాను

సర్ ఆక్బరు హైదరీ ప్రధానామాత్యులు ఉద్యోగము నుండి విరమించుకొనుచున్నందున వారిసేవాఫలితముగా ఈక్రింది ప్రత్యేకమైన అనుగ్రహమును మ. ము. వ. నిజాంగారు ప్రసాదించి ౩౦ రజబు నాటి జరీదాలో ప్రకటింపజేయుచు ఈ విధముగా ఫర్మానునిచ్చియున్నారు.

“కౌన్సిల్ (బాబెహుకూమతు) కొన్ని నిర్ణయములను అంగీకారార్థము పాదుషానట పెట్టినది—వాటితో నేను ఏకీభవించుచున్నాను— సర్ ఆక్బర్ హైదరీ (హైదర్ నవాజుజంగు) యొక్క బహుకాల [అనగా ౩౬ ఏండ్ల] విశ్వాసయుక్తమైన సేవలకు తగిన మంచిప్రతిఫలము అతనికిదొరకవలెను కావున వాటినిఅంగీకరించుచున్నాను—

(౧) ౧వ సెప్టెంబరు ౪౧ నుండి అతనికి నెలకు ౩౦౦౦ కల్దారు రూపాయిల ఉపకారవేతనమియ్యబడును (౨) అతని ౫ మంది మనుమలు మనుమరాండ్ల పేర తలా నెలకు ౧౨౦ హాలీలు ఇయ్యవలెను (వారిపేరులను అతన్ని అడిగి తెలుసుకోవేది) [3] అతడుతన దీర్ఘోద్యోగకాలములో తనసొంతానికిగాను ఏవిధమైన సెలవుపొందియుండలేదు— అతనికి ౬ నెలల పూర్తి జీతముతో సెలవుపొందుటకు హక్కున్నది— అతని ౫ ఏండ్ల ప్రధానమంత్రిపదవిలో ౭ నెలలింకామిగిలియున్నవి— కావున ఈ ౭ నెలల సెలవుఇచ్చి పూర్తిజీతము న్నాఇయ్యబడును— అనగా ఒకేమారు ౫౦ వేల కల్దారు రూపాయిలు అతనికి ఇనాముగా ఇయ్యబడును— (౪) అతడు పర్యాటకుడుగా దేశాంతరాలలో ఉండినాడో దానితో అతనికి మనసు ఏర్పడినందున [ఎందుకంటే తనజీవితంలో చాలాకాలం అయ్యింటకున్నాడు (?)— అతనిజీవితపర్యంతము ఆబంగ్లా [అనగా దిల్ కుషా] అతనికళంలో ఉండును. అతడెప్పుడైనా ఇవ్వటికివస్తే అందులో ఉండగలుగును,

తుదిలో అతనివిశ్వాసపాత్రమైన సేవలకు ప్రతిఫలముగా ఇయ్యబడిన పైవాటినుండి అతనికి సంతృప్తి కలుగునని ఆశించుచున్నాను.

ప్రభువు గారి సంతకము.

పెట్రోలుకొలత

మొత్తము హైదరాబాదు రాష్ట్రంలో ౧వ సెప్టెంబరునుండి పెట్రోలుకోలత (రేషన్) ఏర్పాటుచేయబడుచున్నది ప్రతిమోటారు యజమాని పెట్రోలుయొక్క రశీదులు కూపనులు చూపించితే నే కాని పెట్రోలు దొరకదు. ఈ కూపనులు ప్రత్యేకముగ ఏర్పాటైన అధికారులనుండిపొరకును. ప్రతిమోటారుయొక్క హార్సుపవరునుబట్టి పెట్రోలు ఇయ్యబడును

మోటారుకు గుర్రాలశక్తిని బట్టి నెలకు గ్యాలనులు

౪ నుండి	౭	,,	,,	౩	,,
౭	,,	౯	,,	,,	౬	,,
౯	,,	౧౨	,,	,,	౮	,,
౧౨	,,	౧౫	,,	,,	౯	,,
౧౫	,,	౧౯	,,	,,	౧౦	,,
౧౯ పైన			,,	,,	౧౨	,,

శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయము

హైదరాబాదు (దక్కన్)

౧-౯-౧౯౪౧ సోమవారం సాయంత్రము ౬ గంటలకు పై భాషానిలయమున సుప్రసిద్ధవిద్వాంసులగు బ్రహ్మశ్రీ ముల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారు ‘పింగళిసూరనకవిత్వము’ అనువిషయముపై నుపన్యసించెదరు.

వర్ణాంతర వివాహాలు

యుగపతి

గతవ్యాసంలో చారిత్రిక ప్రమాణాలను చూపించుతానని వ్రాసినాను- అయితే శాస్త్ర ప్రమాణాలను గతవ్యాసంలో కొద్దిగా చేపూపించినా కొంతఅవకాశం చాలకలిగింది- అందుచేత యీ వ్యాసంలో మరికొన్ని శాస్త్రప్రమాణాలనుచూపి ముందువ్యాసంలో చరిత్రచూపిస్తాను-

వేదకాలంలో కులాలు లేవుండేవు- అట్లంటే వాదవివాదమేర్పడుతుందని నాకుతెలిసినదుంకు వే. పురుషసూక్తం కులాలనూక్తంకాదాఅనిప్రతి వదులనగలరు. ఆసూక్తం ఋగ్వేదాంత్య భాగమందేయున్నది- అదియుఋగ్వేదమును విభాగించి సంహితగాదిద్ది తీర్చినతరువాత చాలాకాలంతర్వాత చేర్చబడినదని పాశ్చాత్యపరిశోధకులంతా ఏకవాక్యంగా నిర్ణయించినారు- పాశ్చాత్యులమాట ప్రమాణభూతులు కారనువాదమును శ్రీధర్మ శాస్త్రి గారి ... అనగా- వేదకాలములో పుట్టుకచేత కులనిర్ణయమైనట్లు కానరాదు- అమాటకే భగవద్గీతలోను "గుణకర్మవిభాగశః" అనిచెప్పినారు- దానికిఉదాహరణంచేసిన ఋషులున్నారు- పోనిండు, ఇకమాటచర్చ నందుకొనుచున్నాను

కారురహం, తతోభిష
గు, పలప్రక్షిణీననా,
నానాధియోవసూ
యవోను గా,
ఇవత్సేంద్రాయేందో
పరిస్రవ.

— ఋగ్వేదం. ౯,౧౧౨,౩.

అంటే— నేను సూక్తాలురచించేవాణ్ని, నా తండ్రి వైద్యంచేసి బ్రతుకుతాడు, నాతల్లి విసురుతూ జీవించుతుంది, వివిధవృత్తులతో నేము బ్రతుకుతాము- ఆవులు గడ్డికై నానాచేత్రాలలో సంచరించునట్లుగా జీవించుతాము, సోమ! ఇంద్రుని కొరకు ప్రవహించు-... నిన్ను ప్రార్థించుతాము. ఇంద్రా! నీవుమాన్ను సహాయపడుము-

ఇంతవివిధవృత్తులవారు ఒకేయింట భేదములేకుండా జీవించినట్లు తెలుస్తుంది. ఆవృత్తులనే తర్వాతిమాత్రకాలంలో కులాలని నిర్ణయించినారు. క్షత్రియుడు బ్రాహ్మణుని యజ్ఞములో సోమాన్ని భుజించినయతని రెండవతరమోమూడవతరం లో బ్రాహ్మణులలో చేరుతుంది.

— ఐతరేయబ్రాహ్మణం ౭, ౩౯

ఇక ఛాందోగ్య బ్రాహ్మణంలో ౫,౧౯లో ఒకచిన్న కథయున్నది. ఐలూషుని కవషునిసకొందరునెదురు- అతడుబ్రాహ్మణుల యజ్ఞానికిపోతే "ఒకరేయ్ నీవు దాసీపుత్రుడవు, జూదగాడవు, మాతోకూర్చుండేదానికి నీకుఅధికారంలేదు" అని వెళ్లగొట్టినారు. కానీ కవషుడికి దేవతలంతా పరిచయమైకుండడంచేత వారుఅతన్ని ఋషిగాచేసికొనిరి-

ఛాందోగ్యోపనిషత్తు ౪-౪లో ఒకరమ్యమైన కథయున్నది-

జబాలఅను స్త్రీయొక్క కుమారుడు గురుకులములో చదువుకొనుటకై బయలుదేరుచు 'అమ్మా! గురువులవారు నీతండ్రిఎవరు, నీగోత్రమేమి' అని అడిగితేయేమిచెప్పుమను అనితల్లినిఅడుగగా తల్లియిట్లన్నది. "నాయనా, నేనుచిన్నతనంలో చాలామందియిండ్లలో దాసీపనిచేసినాను. అట్టిసమయంలో ఎందరోనన్నుపొందినారు వారిలో నీ వెవరికి పుట్టినావోయేమో. కావున నీపేరు సత్యకామజబాల అనిమాత్రంచెప్పి, ఉన్నంతసంగతి గురువులతో తెలుపుకొనుము". సత్యకాముడు గురువుతో అట్లేచెప్పుకొన్నాడు- గురువిట్లన్నాడు "నీవుసత్యముచెప్పినావు నీవు బ్రాహ్మణబీజానికిపుట్టినావు కావున నీవు బ్రాహ్మణుడవే" అనినిర్ణయించి చదువుచెప్పినాడు ఈకథయింకా చాలాచరకున్నది అదంతాయిప్పుడుఅవసరంలేదు- దీనివల్ల తెలిసేదేమనగా వ్యభిచారసంజాతుడుకూడా ఏదాసీపుత్రుడో ఏనీచకులవాడోకాకుండా బ్రాహ్మణుడే అయినాడు-

ఉతయత్పతయో దశ
స్త్రియాః పూర్వే అబ్రాహ్మణాః,
బ్రహ్మా చేద్ధస్తమగ్రహీత్,
సఏవపతిరేకధా

—అధర్వవేదం,౫,౧౭,౮

అనగా,

ఒక స్త్రీకి పదిమందిఅబ్రాహ్మణులైనభర్తలు ఏర్పడిపోయినప్పటికిన్ని తుదిలోఆమెనుఒకబ్రాహ్మణుడు పెండ్లిచేసుకొన్నట్లయితే అతడేఆమె భర్త.

దీనివలన స్త్రీకి ౧౧ మందిభర్తలనుచేసుకొనుఅధికారమున్నదన్నమాట. ౧౧ వభర్త బ్రాహ్మణుడైతే ఆమెబ్రాహ్మణి అయిపోతుంది కదా!

ఇక మనువుగారేమంటారో చూడండి,

యాదృగ్గుణేనభర్త్రా స్త్రీ
సంయుజ్యేతయథావిధి
తాదృగ్గుణాసాభవతి
సముద్రేణేవనిమ్నగా

నదిలోనినీరు ఎట్టిదైనను సముద్రములో పడినతర్వాత దానిలోకలిసిపోయినట్లు స్త్రీలునుతామువివాహమాడినవారిలో కలిసిపోతున్నారు. (ఎట్లనగా)

అక్షమాలావసిష్ఠేన సంయుక్తాధమయోనిజా
సారంగీమందపాలేన జగామాభ్యర్హణీయతాం

వసిష్ఠునిచే వివాహముచేసికొనబడిన అధమయోనిలోపుట్టిన అక్షమాలయు, మందపాలుడనువానికి వివాహితయైన సారంగియును (అధమయోనిజయగు) స్త్రీయు భర్తలమూలాన పూజ్యలైరి.

అక్షమాల (లేక అరుంధతి) శూద్ర స్త్రీకాదు అధమజాతి (చండాల స్త్రీ) ఆమె బ్రాహ్మణునింటిపిల్లయేకాని ఎవ్వరోచండాలుడుపెంచినాడు అనివాదించకుండా ఇచ్చటఆమెఅధమయోనిజగా స్పష్టీకరింపబడినది. మందపాలఋషి సారంగిఅనుదాన్ని పెండ్లాడినకథ యేపురాణమందున్నదోయేమో నాకుతెలియదు, పెద్దలే శాను. ఇంకాఇట్టివర్ణాంతర వివాహాలను చేసుకొన్నవారు చాలామందియుండిరి-

ఏతాశ్చాన్యాశ్చలోకేస్మిన్
అపకృష్టప్రసూతయః
ఉత్కర్షంయోషితఃప్రాప్తాః
స్వైస్స్వైర్భర్తృగుణైశ్శుభైః

ఇంకా చాలామందినికృష్టజాతి స్త్రీలు గొప్పవారినిపెండ్లాడి తమభర్తల శుభగుణాలమూలాన తాము ఉత్కర్షనుపొందినారు.

మనుస్మృతి ౯ అధ్యాయం ౨౨,౨౩,౨౪ శ్లోకాలు

పూర్వకాలములో భారతదేశమందు కొందరురాజులు చాలామూర్ఖులుగానుండిరి. వారికాలములో వర్ణాంతరవివాహాలు, స్త్రీలకుస్వేచ్ఛాభోగము వివాహనియమరహితత్వము (రష్యాలో Nationalisation of women ఉన్నదని కొందరువ్రాసినట్లుగా)ఉండెను వేనుడు చాలాచెడ్డరాజు. అతనికాలములో ఒకని భార్యను మరియొక్కడుస్వేచ్ఛగాపొందుచుండెను అదితప్పుకాదని ఆజ్ఞాపించియుండెను

అయంద్విజైర్హివిద్వద్భిః
పశుధర్మోవిగర్హితః

అదిపశుధర్మమని పెద్దలు గర్హించిరి- కాని

మనుష్యాణామపిప్రోక్తో
వేనేరాజ్యం ప్రశాసతి (మను ౯,౬౬)

ఆపశుధర్మాన్ని మనుష్యులుకూడా పాలించండిఅని వేనమహారాజులుంగారు బాహాటముగా సెలవుచెట్టిరి-

గౌతమధర్మసూత్రాలు (అవిమూత్రాలుఅగుటచేత) చాలాప్రాచీనములని పరిశోధకులునిర్ణయించినారు- అందుఎత్తుకుంటూనే మూడవసూత్రమిట్లున్నది.

దృష్టోధర్మవ్యతిక్రమః
సాహసంచమహతాం

పెద్దలు ధర్మవిరుద్ధంగా ఆచరించినారు అదిసాహసమన్నారు. దానికివ్యాఖ్యవ్రాసిన హరదత్తాచార్యులిట్లువ్రాసినారు.

తతశ్చధరద్వాజౌవ్యత్యస్య
భార్యేజగ్మతుః। వసిష్ఠ
శ్చండాలీం అక్షమాలాం

భరతుడు భరద్వాజుడు ఒకనాడుఇట్లుముచ్చటించుకొన్నారట, "ఏమోయ్, నీ భార్యపైనాకుమోజు, నా భార్యను నీవు చూస్తే నీమీదవిరుసుకోనిపడుతుంది, ఎందుకీదొంగబ్రదుకు- సుఖంగా పెండ్లాలనుమార్చుకొందామా? సరేఅంటే సరేఅనుకొన్నారు. భార్యలను వెంటనే అదిలీబదిలీచేసుకొన్నారు- ఇదియాచర్చకు అప్రస్తుతములెండి- మరిప్రస్తుత ... శ్రీరావుగారు వసిష్ఠునిభార్య చండాల స్త్రీకాదన్నారు ఇచ్చట "చండాలీంఅక్షమాలాం" అనిమనుస్మృతిప్రమాణాన్నివిప్పి స్పష్టంచేసినారు. స్మృతిప్రమాణాలు రావుగారికి అంగీకారమేనా? స్మృతులనుకూడా పాశ్చాత్యులేవ్రాసినారా? లేక స్మృతులలో ఇట్టివస్త్రీప్రక్షిప్తమంటారా? వారిట్లంటేముందుగా నేనుఅతిర్నాణాన్ని లేవదీస్తాను ఆమాటఅంటారేమో మొదలు వినుకొన్నతర్వాత దానికిసమాధానమిచ్చుకోవలసియుంటుంది.

వర్ణాంతరవివాహాలు ప్రకృతిధర్మంలో గాఢంగాచేరినట్టివి (పేమకువేదాలు, శాస్త్రాలు పురాణాలుగీరాణాలు అడ్డమురావు అందుచేతఅనంతకాలముతో అతివిపులమైనపృథివిలో ఎందరెమికాసించినను వాటినిలెక్కపెట్టకుండా నూర్లుకాదువేలుకాదు లక్షలుకాదు కోట్లకొలదిజనులు వర్ణాంతరవివాహాలు చేసుకొనుచువచ్చిరి. చేసుకొనుచుందురు ఎవరేమన్నా చేసుకొనితీరుదురు. ఈఅవస్థనుచూచియే శాస్త్రకారులు ఒకసిద్ధాంతాన్ని లేవదీసిరి. అదిఅనులోమప్రతిలోమ వివాహపద్ధతి, నెత్తినున్న గాగోరిగినతర్వాత జట్టుముండికొకటివరకు అరచేతినిమిరిన సాపుగానుండును. అదిఅనులోమపద్ధతి, నొసటినుంటే జట్టువరకు ఎదురుగాచేయినిమిరిన కరకుకరుకగానుండును అది(ప్రతిలోమపద్ధతి) అంటేపైజాతి పురుషులు క్రిందిజాతి స్త్రీలనుపెండ్లాడితే అంతగాతప్పులేదట. కానిక్రిందిజ తిపురుషులు పైజాతి స్త్రీలనువివాహమాడితే అతితప్పట! అందులోను శూద్రపురుషుడు బ్రాహ్మణస్త్రీనివివాహమాడితే ఇంకేమున్నది కొంపమునిగింది వారికిపుట్టినవాడే చండాలసోదరుడు. మనఅస్పృశ్యుల తల్లులంతా బ్రాహ్మణస్త్రీలు. శాస్త్రకారుల పక్షపాతంచూడండి, పైజాతులుఇతరజాతుల స్త్రీలపై చేయివేయవచ్చునట తమజాతి స్త్రీలను మాత్రం ముట్టితే ఘోరమగుపాపమట, దీనికినిఅమెరికాలోని తెల్లవారునీగ్రోలను "లించింగ్"చేసినదానికి ఏమిభేదము?

గౌతముడు అనులోమాన్నిగురించి యిట్లన్నాడు

వర్ణాంతరగమనముత్కర్షా
పకర్షాభ్యాం, సప్తమే
పంచమే వేత్యాచార్యాః.

—౧, ౪, ౧౮

అనులోమ వివాహితస్త్రీసంతానం ఏడేదు లేక అయిదుతరాలు జరిగినతర్వాత పతులకులములో అసంశయంచేరిపోతుంది

సృష్ట్యంతరజాతానాంచ

౧, ౪, ౧౯

మనుగౌతమాది ధర్మశాస్త్రాలలో క్షేత్రము ప్రధానమా బీజంప్రధానమా అని ..... ఒకనిభార్యయందు పరపురుషవీర్యముంచిన అసంతానము క్షేత్రపతికే చెందుననినిర్ణయించినారు,

భారతములోని ఉద్దాలకశ్వేతకేతూపాఖ్యానం చాలామందికి తెలుసునుకదా? అతనిపలుకులలోనిసాంఘికనీతియెట్టిదో అందుస్పష్టంగానే నిరూపించినారు. ఇంకనుఇట్టిఅంశాలుకొనితోలికి చావితవ్వితే చేతాళాలుబయటికివచ్చినట్లు కావలసినన్నిబయటపడగలవు. ఇంతకుపేనుపురాణాలలోని అంశాలను ఎత్తిచూపించలేదు ఇకముందు వ్యాసములో చారిత్రికనిదర్శనాలలో కొన్నింటిని నాకుతెలిసినంతవరకు తెలుపుకొందును—

ఖమ్మంమెట్టులో దోపిడి

౧౫౦౦ రూ॥ల అపహరణము

(విలేఖరి)

ఖమ్మంమెట్టునందు ది ౨౩-౮-౧౯౪౧ శనివారము మధ్యాహ్నము సుమారు ఒంటిగంట సమయమునుండి రాత్రి 8 గంటలవరకు దాదాపు ౧౦ ధాన్యపుకొట్లు ౧౫౦౦ రూపాయలు దొంగలు కొల్ల గొట్టుకొనిపోయినారు–

సుమారు అరువది ఏడుచిల్లరదుకాణములు లూటీచేసికొనిపోయినారు. దుకాణదారులకు కొందరకు బలమైనగాయములుకూడా తగిలినట్లు తెలియుచున్నది– పోయిన సొమ్ము కొందరియొద్దనుండు (కొంత) తిరిగి వచ్చినవారట–దీని విషయమును విచారించవలయునట్లు తెలియవచ్చినది–

ముస్తఫానగరు మాలిరకమునకు చెందినవారు ఒక చిల్లరదుకాణమునకు వెళ్ళి ఒకరూపాయికి నల్లులు అడిగినారట, అవర్తకుడు రూపాయికి మూడుమానికలుమాత్రమే యిచ్చెదనని చెప్పినాడట చివరకు మూడుమానికలు అతన్యయడుచొప్పున ఏర్పాటుచేసి తీసుకొంటూఉండగానే మరికొందరు వచ్చి వానికి (యిచ్చిన) సొమ్ము చేరముచేసిరట– వర్తకుడు చెప్పినదానికన్న తక్కువధరకు వారు అడుగుట యూ వర్తకుడు ఒప్పుకొనక ... మన రూ౧౦౦౦ వరకున్నది ... అని చెప్పిరట. అంతవారు ... దుకాణములు లూటీచేసిరట. ... మ్మ కూలిపని చేసుకొనువారు కొందరు–వారిలో చేరి ... దుకాణము ... కు ... ప్రారంభమై గోలచేయుచూ ... రంగారావుగారి ఫ్యాక్టరీయొద్దకు ... గా శ్రీ అంజనేయస్వామి ఫ్యాక్టరీకి వెళ్ళిరట. రంగారావుగారి ఫ్యాక్టరీలోపలు తాళములు వేసియుండుటచే వారికి అవకాశము చిక్కలేదట. మరియొకయింతలో పోలీసుఅమీనుసాబు గారువచ్చి వారలనుకుండలించి తిరగగొట్టుటచే శ్రీ అంజనేయస్వామిఫ్యాక్టరీకూడా రక్షింపబడినది. అమీనుసాబుగారు అందరిని యిండ్లకు వెళ్ళమని ఆజ్ఞాపించగా వారు అట్లువెళ్ళకను ... సత్యనారాయణ శెట్టి మిల్లువద్దకు వెళ్ళిరట ... ఒక దాన్యపుకొట్టు ... ధాన్యమును కొంత యిండ్లకుతీసికొనిపోయిరి– ఇ. తలో అమీనుసాబు గారు ... ఇద్దరు వచ్చి గింజలుకొని పోయినవారిని ... అచ్చటవారు ఆశ్చర్యపడుదురని ... మరికొన్ని ... ధాన్యమును వదలిపెట్టి ... అమీనుసాబుగారువచ్చునప్పటికి ఒక్కరినికూడా లేకుండ తెంచేసుకొనిరి– అమీనుసాబు గారు ... యిండ్లలో దోపిడిసంచులు, కొలపడ్డున ... రావుగారి కొట్లలో వర్తకులవిల వసేసిన ధాన్యమును లూటీచేయప్రారంభించిరి– ఈదృశ్యము అతిఘోరముగానుండెను– సుమారు ౨౦ మ్యాకిపైగా దోపిడిదండు మూటలు చేరవేయుచుండిరి– మూడుతెలుపైగా ప్రేక్షకులువిలువబడి చూచుచుండిరి– వచ్చినయిద్దరుముగ్గురుపోలీసులు ఈఅల్లరిని ప్రయత్నించిరికాని పోపమ యింతమందియందు వారేమిచేయునదిలేక నిలువబడిరి– కొట్లు చాలాభాగము దోచుకొనిపోబడినతరువాత అమీనుసాబు దుర్గం సాబుగారు అధికారులువచ్చిరి– సామమార్గముగా చాలాప్రయత్నించిరి– కానివారిమాటలు ప్రవాహమును ఎవరును ఆటంకపరచలేకపోయిరి– యీప్రదేశమున యీ దృశ్యము సుమారు రెండుగంటలసేపు జరుగుతు నేయున్నది–చివరకు దుర్గంసాహేబు గారు తన చేతి పిస్తోలును చూపించికూడా భయపెట్టిరికాని అవెందు ఏమాత్రమును జంకక తమపనికాము చేసుకొనుచు నేయుండెను– చివరకు దాదాపు ౫ గంటలవేళ దుర్గంసాహేబు గారు గట్టిగా బెదరించిరి– మేజిస్ట్రేటు గారు ౧౪౪వ సెక్షను ప్రయోగము చేసినతరువాతగుంపు చెల్లాచెదరాయెను తరువాత ప్రొద్దుగ్రుంకులోపుగా అచ్చటచ్చటమరికొన్ని దోపిడీలు జరిగినవి, కొన్ని చోట్లనగలుపోయినవని దాగోలపెట్టిరి–రాత్రితెల్లవార్లుపోలీసుకాపలా పూరంగాపూర్తిగాఉంచబడింది, అందువల్ల ఆరాత్రిఏమియూ గోలజరుగకుండా శాంతంగా గడిచింది. మరునాడునయంకూడా ఊళ్ళోపట మటమోసేవారు ౧౪౪ సెక్షను వారముదినములవరకు అమలులోఉంటుందని–అరాత్రి వరంగలునుండి సుమారు ౫౦ మందిరిజర్వుపోలీసులు, పోలీసుసూపరింటెండెంటు సాహెబు గారువచ్చి విషయమును విచారణచేసుకుంటూ దోపిడీజరిగినకొట్లనియు చూచుచున్నారు–

బాదేపల్లి బహిరంగ సభ

హిందూ మహమ్మదీయ సమ్మేళనము

(స్వ-వి) బాదేపల్లి, ౨౩-౮-౪౧

నిన్నటిదినము బాదేపల్లిచరిత్రలో నూతనప్రకరణప్రారంభమని చెప్పవచ్చును–

నిన్నమధ్యాహ్నం బాదేపల్లివర్తకసంఘసమావేశముజరిగినది– సాయంకాలము 5గంటలకు గ్రంథాలయకార్యనిర్వాహకవర్గ సమావేశముజరిగినది

సాయంకాలము సుమారు౭గంటలనుంచి ఖాన్ షేక్ మహబూబ్ అబ్దుల్ కరీం సాహెబు గారి అధ్యక్షతక్రింద బహిరంగసభజరిగినది– సుమారు ౩౦౦మందిసభకువిచ్చేసిరి–

దైవప్రార్థనానంతరము "చేతిపనులు" గూర్చి శ్రీయుతులు కాశీరామశర్మ, సంతపురి రాఘూరావు, పల్లెర్ల హనుమంతరావు, జానపాటి సత్యనారాయణగారలు మృదుమధుర గంభీరోపన్యాసములుగావించిరి–

ఆఖ్యతీలవారు తమఅంతోపన్యాసములో ... సంవత్సరముతరువాతతిరిగి నేడుహిందూ మహమ్మదీయులుకలిసి సభసాగావించు మహదవకాశము గ్రాంథాలయమువారికృషిఫలితముగ కలిగినదనియు, ఇయ్యదిసంతోషకరవిషయమనియు, హిందుఅని పుర్దూలోవ్రాయవలసిన మొదటిఅక్షరము "హే"యనియు మహమ్మదీయులుఅనివ్రాయుటకు ఉర్దూలో మొదటిఅక్షరము "మీం" యనియు, "హే"ను "మీం"ను కలిపి పలికిన "హం"అగుననియు గాన హిందూమహమ్మదీయులు తమతేడాభేదములనుమానుకొని "హం"యని భావించి ఐకమత్యముతోనుండుట మంచిదని ప్రబోధించిరి– సభజయప్రదముగాముగిసెను–

పటేలుగారు జంతుబలిని మాన్పించుట

(స్వ-వి) బ్రహ్మండపల్లి,అగస్టు-౨౦

ఈగ్రామంలో దాదాపు వారంరోజులక్రింద వచ్చేఆదివారంరోజు పోచమ్మపండుగచేయవలెనని గ్రామమంతటను చాటింపుజరుగగా, శ్రీ శ్రీకోదండరామరెడ్డిగారు ఇంటింటికిపోయి జంతుబలులనుచేయక సాత్వికపూజ చేయవలెనని ప్రబోధించిరి– కానిజనులుజంతుబలినివ్వయుమును మానుకొనకుండిన శ్రీ రెడ్డిగారు పటేలు పుల్లారెడ్డిగారిసాయయుంచి సహాయముకోరిరి– పుల్లారెడ్డిగారిబోధవల్ల జనులుసాత్వికపూజతోనే ముగించిరి–

ధరలు ఇటీవల అంతులేకుండా పెరిగిపోవుటయూ, తిండిపదార్థములకు కంట్రోలు లేకపోవడయుకూడా యీఘోరానికి కారణాలనిఅంటున్నారు– వర్షములులేకపోవటయూ, కూలీనాలీ దొరకకపోవటముకూడా ముఖ్యకారణాలు. యీవిషయములనుగమనించి యీకరువుదినములలో వారికి కూలీదొరుకుటకై పనులను కల్పించుటప్రజలకును ప్రభుత్వమునకును అవసరము–

నాగరకర్నూలులో పెట్రోలుబావి

[స్వ-వి]

నాగరకర్నూలుకు ౪ మైళ్ళ దూరములో యూదాయిపల్లెఅను గ్రామముకలదు. అచ్చట ఒకరైతు తనచేనిలో బావిత్రవ్వించినాడు, ఆ బావిలోనీరు తెల్లతెల్లగాను ఏదోవాసనగాను గానుకనుపడినదట. ఎవరోఅది "గ్యాసునూనె" తారోసేకాసూనెఅయివుండవచ్చునన్నారట–నాగరకర్నూలుపోలీసువారికీవార్త తెలిసేవరకు పోలీసు జవానులనుపంపి ఆబావివద్ద పహరాపెట్టించినారు. జవానులు యిష్టపూర్తిగాతింటూ అక్కడ పహారుచేస్తున్నారు– రైతుకు ఆబావిలో నూనె తేలపోవచ్చును నీరేఉండవచ్చును– హైదరాబాదుకు ఒక జట్టుపోలుసంస్థానవాడు గతవారం వచ్చిపత్రికావిలేఖరులని తెలియక ఒకాయనతో యీసుద్దులు చెప్పేవరకు అతడువెంటనే పత్రికలకెక్కించినాడు ఇకేయింకే ప్రపంచంనాలుగుమూలలలో నాగరకర్నూలు ఖ్యాతి వ్యాపించిపోయింది–

చిట్యాల బాలనరసింహుడు

చిట్యాల వదలి మాఊరికి వచ్చినాడు

(స్వ-వి) నవాబుపేట, ౨౧-౧౧-౫౦ఫ.

ఇది జనగామతాలూకాలోని మఖ్యగ్రామము. ఇచ్చట సుమారురెండుసెలలనుంచి తొమ్మిదిఏండ్లవయస్సుగల ఒకముస్నాదుబాలిక సిగము ఊగుచు రామరాము అన్న మాటినుటమాలెను– ఇది మామిచిత్రమని ఊరివారందరుకలిసి ఆబాలికను అడగగానే నేను బాలనృసింహుడనారము అని నేను పలానాబావివద్ద వెలిసితిఅని అచ్చటికి కొంత దూరములోవుండు చోటికి తీసుకవెళ్లి ఒకపుట్టను చూచి "తెయ్యరా ఒకబాలన్రసింహా"అని అనగానే అందులోనుంచి ఒకపాము పడగవిప్పితేచిపట! "ఇకపో"అనగానే మరల అందులోకి పోయెనట! ఈవింతనువిని ఇతరగ్రామాలవారు ప్రతిశుక్రశనివారాలు తండోపతండములుగా వచ్చి చూచిపోవుచున్నారు.

కోటీచాగారు

ఇదివరలో హీరాలాలు కోటిచాగారు రాజకీయఖైదీగా రాయమారు జెయిలులో ఒంటరిఖైదీగానుంచియుంచబడిరి– తర్వాత వారిఆరోగ్యం చెడిపోయినందున హైద్రాబాదు ఉస్మానియా హాస్పిటలులోచేర్చబడిరి–తర్వాత వారిని సెంట్రలు జెయిలులోచేర్చిరి.- అచ్చట వారితోవారిబంధువులున్నూ డాక్టరు మెల్కోటుగారున్నూ కలిసిరి–ఇప్పుడు ఒంటరిఖైదులేనందున మనస్సుకాయాసములేదనియు ఆరోగ్యంకుదురుబాటుగా ఉన్నదనియు చెప్పిరట.

గోలకొండపత్రిక

వృషనామ సం॥ర భాద్రపద శు॥౧౧
సోమవారము

స్వాగతము

మన క్రొత్త ప్రధాన మంత్రిగారగు లెఫ్టినెంట్ కర్నల్ నవ్వాబ్ సర్ హాఫిజ్ మహమ్మద్ అహమద్ సయీద్ ఖాన్ సాహెబ్ బహాదర్ కే. సీ. యస్. ఐ.; కే. సీ. ఐ. ఈ.; యం. బి. ఇ.; ఎల్. ఎల్.డి. గారికి సుస్వాగతము అని తెలుపుకొనుచున్నాము. వీరుచాలా ఉదార స్వభావులని విన్నాము. నిగర్వులనియు అందరికిని సులభదర్శనులనియు ప్రతీతి. సేవచేయుటకు మ. ఘ. వ. నిజాంప్రభువుగారు నావంటివానికి అవకాశము కల్పించినారని వినయ పూర్వకముగా గతమాసములో వీరు ఈనగరానికివచ్చియుండినప్పుడు సెలవిచ్చియుండిరి.

ఈరాష్ట్రముయొక్క దురదృష్టముచేత ఈ ఐదుయేండ్లలో హిందూ ముస్లింకలహములు చాలా చెలరేగెను. ప్రభుత్వమువారు తమశక్తికొలది మతద్వేషాల నిరోధించుచువచ్చిరి. మననూతన ప్రధానమంత్రిగారి కాలములో రాష్ట్రమందే భాగమందును మత కలహాలు లేకుండా హిందూ మునల్మానులు కృతకమైనది వాఙ్మాత్రమైనదికాక నిజమైన సోదరభావముతోనుండునట్లుగా పరిపాలింతురని ఆశించుచున్నాము.

రెండేండ్లక్రిందట రాజ్యాంగసంస్కారములు ప్రకటితమయ్యెను. అవి విశేష సంఖ్యాకులకు తృప్తి కలిగించలేదనుటకు ఆంధ్రమహారాష్ట్రాది మహాసభలలోని తీర్మానాలు చెప్పుచున్నవి. మునల్మానులుకూడా తృప్తిపడలేదు పాపము! రాజ్యాంగ సంస్కరణలకు వ్యతిరేకముగా వారూరేగింపులను తీసిరి. అదేప్రదేశములో హిందూ ముస్లిం కలహాలు నగరములో చెలరేగెను- అన్నిమతాలవారికిని ఈరాజ్యాంగ సంస్కరణము తృప్తిని కలిగించునట్లుగా చేయుటలో నూతన ప్రధాన మంత్రిగారు తలచితే చాలావరకు సాధించగలరు.

ఉర్దూరానివారికి భాషావిషయములో బహుకాలమునుండి అసంతృప్తి కలదని దాచకుండా మననూతన మంత్రిగారికి చెప్పుట సమంజసమని తలతుము. ఉర్దూరానివారు ఉర్దూను ద్వేషించరు. ఒకభాషవారు ఇంకొకభాషను ద్వేషించుటకన్న హేయమైనట్టి నీచమైనట్టి కార్యము మరివేరేయుండదు. ప్రతిభాషవారును తమభాషను ప్రేమించుట ప్రకృతిధర్మము. అన్నిభాషలకును సమానాదరణము సమానస్థానము ఉండుటచాలా అవసరము. రష్యాదేశములో ఇంచుమించు ౧౭౦ భాషలున్నవి. స్విట్జరుస్థానములో మూడు ప్రధానభాషలున్నవి. ఆరెండు దేశాలలో భాషా సంఘర్షణ యెన్నడును జరుగలేదు. భాషాసమన్వయములో ఆరెండును మన కాదర్శముకాగలిగియున్నవనియు ఎల్కీ భాషలకు వాటికి తగిన స్థానమును కసిమము బ్రిటిషిండియాలోని మాబాలలో వర్తించు మేరకైనను ఇప్పించుటలో మన ప్రధాన మంత్రిగారు తమ చల్లనిదృష్టిని ప్రసరింతురని ప్రార్థించుచున్నాము.

ఉద్యోగాల విషయములో ఒక నిష్పాక్షికమైన పబ్లిక్ సర్వీస్ కమిషను యేర్పాటుచేయుచున్నామని పాతప్రధానమంత్రిగారు సెలవిచ్చియుండిరి. అపనిని క్రొత్త ప్రధానమంత్రిగారు పూర్తిచేసి తమ పరిపాలనను ప్రకాశమాన మొనరింతురుగాక.

రైతులలో ముఖ్యముగా తెలంగానారైతులు చాలాదైన్య హీనస్థితిలోనున్నారు. పాతబాపుల తరీపన్నను ఖుష్కీగామార్పించవలెను. జమాబంది మాల్గుజారీఖానూనులు, గష్తీలు, హుకుములు మురాసిలాలు, అను రెవిన్యూ విధానము ఒకపెద్ద శాసనారణ్యమైపోయినది. అదంతయు సమన్వయించి, సమకూర్చి, అవసరమగు మార్పులు చేయించి, ఒకప్రత్యేకమైన రెవిన్యూకోడును సిద్ధము చేయింతురుగాక. తెలంగానా రైతులకు మరట్వాడా రైతులవలె పటేలు, పట్వారీ, గిర్దావరు మున్నగువారికి దాసులుకాకుండా ఉండునట్లుగా శాసనమందే ముఖ్యమగు మార్పులు చేసినచో మన ప్రధానమంత్రిగారు అనాదినుండియు నేటివరకు ఏమంత్రియుచేయని అద్వితీయ కార్యమును చేసినవారగుదురు. ముందుకాలములో తరతరాలపేరట తెలంగానా రైతులు శ్రీవారిని వారికుటుంబమును కృతజ్ఞతతో దీవించుచుందురు.

మన హైద్రాబాదు రాష్ట్రన్యాయస్థానములందు లంచగొండితన మేమైననుండిన దానిని నిర్మూలించుటకై న్యాయశాఖవారు ఒక సమితిని ఏర్పాటుచేసి తమనివేదికను సిద్ధముచేసినారు. దానిని శ్రీవారు తెప్పించి సాంతముగా తిలకించవచ్చును. అదేవిధముగా పోలీసు రెవిన్యూ కరోడిగిరి, అబ్కారీ, అడవి శాఖలలో ఏమేమిలంచగొండి తనాలున్నవో విచారింపగలరు. ప్రతిశాఖలోను లంచగొండితనము ఇంతో అంతో ఉండును. ఒక మణుముతూకములో ఒక సేరు రెండుసేరులు తక్కువైతే మొత్తం తూకములో లోపమురానేరదు. అన్నట్లుగా ప్రతిశాఖలోను కొద్దిగానైనను లంచగొండితనముండును. అట్టిదానిని నిర్మూలించుటకు కాశ్మీరు సంస్థానమువారు విచారింప జేసినట్లుగాచేయించి తగిన ఏర్పాట్లను కావింతురని ప్రార్థించుచున్నాము.

వచ్చిరాకముందే ఈ వేటభారత మేమిటి అని ప్రధానమంత్రులుంగారు పవగించుకొనకుందురుగాక. ప్రభువులతో చెప్పుకొనకుండిన ప్రజలింకెవ్వరితో తమ హృదయాలలోని ఆవేదనలను తెలుపుకొనవలెను! నూటికి ౬ మందివరకేఅక్షరాస్యులైన మన రాష్ట్రవాసులకు భావవ్యక్తీకరణానికి పత్రికలే ప్రధానమార్గముగా నున్నసిపోయినవి. ఎందుకంటె నభలకు ఆటంకాలు ఇంకాఉన్నవి. ఈఆటంకాలను వెంటనే రద్దుచేయించవలెను.

హైద్రాబాదు రాష్ట్ర ప్రజలు ప్రభుభక్తి పరాయణులు. చేసినమేలు మరిచే స్వభావము ఈ మండలములో పుట్టినవారికి ఏకోశానలేదు. ఈరాష్ట్రవాసులు అమాయికులు. తెల్లదంతయు పాలు నల్లదంతయునీరు అని భావించువారు. కుట్రలు మాయోపాయాలు ఎరుగనివారు. ప్రభువుల ఆజ్ఞలను పరిపాలించువారు. శక్తికొలది దానముచేయు స్వభావము కలవారనుటకు మాచుట్టును ఉండుమద్రాసు బొంబాయి నాగపూరు నూబాలవారే సాక్షులియ్యగలరు. అయితే ఇది ఆత్మశ్లాఘన అని అందురేమో నూతన ప్రధానమంత్రిగారికి మాలోని మంచివిషయాలనే ఎక్కువగా మనవిచేసుకొంటేఅదిమానవ స్వభావము. తన లోపాలను తానేబయటపెట్టుకొను మహాత్ముడు ఏ నలభై కోట్లలోనో ఒకే ఒక్కడుగా నుండును. ఇట్టిహైద్రాబాదు రాష్ట్రప్రజలయెడ ఏ గిశ్తిగష్తీయో, ఏఖాస్గీపారశాలాగష్తీయో ఏ అఖాడాగష్తీయో, ప్రయోగించుట అనవసరము.

అన్నింటికిని మూలము హిందూ ముస్లిం ఐక్యత. మేము మొదటనే మనవిచేసుకొన్నట్లుగా దీనిని సాధించితే అన్నియు సాధించినట్లే. అప్పుడు ఏనిరోధక గష్తీలును ఉండవని అభిప్రాయపడుచున్నాము.

ఇంతవరకుప్రభుత్వమువారేమిన్ని చేయలేదా అనియందురేమో! ప్రభుత్వమువారు శక్తికొలది రక్తికొలది చేసినారు. చేయుచున్నారు. రైతులకు మాఫీలిచ్చినారు. రైతులు అప్పులవారి పాలిటబడి ముప్పుతిప్పలు పడకుండా రక్షించుచున్నారు. భగేలాలకు ముక్తినిప్పించినారు. ఏటేట ౧ కోటిఖర్చుచేసి విద్య చెప్పించుచున్నారు. తటాకాలు సాగరాలు చాలానిర్మించుచున్నారు. గ్రామ పునర్నిర్మాణకార్యంసాగించుచున్నారు. రోడ్లుబాగానిర్మించినారు. నగరాలకుపట్టణాలకు నీరు, వెలుతురు, మున్నగు వసతులు బాగాకల్పించినారు, పాశ్చాత్యయునానీవైద్యాలకుప్రధానసహాయం చేసినారు. ఆయుర్వేదానికి కొద్దిగా సహాయం ప్రారంభించినారు. ఇట్టిపట్టికయెంతైననుకలదు. కృతజ్ఞతతో వీటిని స్మరించకుండిన మాకన్నమించిన కృతఘ్నులుండరు. మాకేమైన కష్టాలుండిన తెలుపుకోకుండినప్పుడుకూడా మాకన్న మించిన కృతఘ్నులుండనేరరు.

మన ప్రధానమంత్రిగారు యూ. పీ. లో వలెనే వయోజనవిద్యను రాష్ట్రమంతటను ప్రజల మాతృభాషలలో వ్యాపింపచేసిన మూడేండ్లలో ౬ నుండి ప్రతిశతం ౬౦ వరకు విద్యాభారమితి (Barometre) సరసర ఎక్కిపోవును. ఇంతకన్న ఎక్కువగా మేము కోరేకోరికలులేవు.

ప్రధానమంత్రిగారికి అన్నివర్గాలవారునుఅనిమతాలవారునుఅన్నిసంఘాలవారును హృదయపూర్వకముగా స్వాగతం సుస్వాగతం అని పుష్పాంజలులను అర్పించుచున్నారు.

ప్రధానామాత్యా! దయతో స్వీకరింపుము. మీచల్లని పరిపాలనములోరాష్ట్రము సస్యశ్యామలమై సుభిక్షముతోకూడినదై యుండవలెననికోరుచున్నాము.

గోలకొండడైరీ

౧౯౪౧ వ.

డైరీలకైవచ్చు జాబుల నన్నిటిని క్రమముగా వీ. పీ.లు చేయుచున్నాము. ఈపని చాలా పెరిగినందున కోరినవారికి తొందరగా పంపజాలకున్నాము. కాని వీలైనంతతొందరగా ఈవారములోనే పంపగలము. ఇక డైరీలు ఇంచుమించు ౬౦౦ మాత్రమే మిగిలియున్నవి మరల ముద్రించుటలేదు. డైరీలు అయిపోయినవెంటనే ఆసంగతి పత్రికద్వారా తెలుపుదుము అటుతర్వాత అభిలాషలు అనవసరముగా జాబులువ్రాసి టపాఖర్చు భరింపకుందురుగాక.

క్యాలికో డైరీ వెల ౧ రూపాయి

సగం చర్మం	౧-౬-౦
పూర్తిచర్మం	౨-౪-౦
బైండుకానిది	౦-౧౪-౦

(టపాఖర్చు ౫ అణాలగును)

ధన్యవాదములు

ఇదివరలో గద్వాలలో అవిజ పుల్లయ్యగారును ఖమ్మములో కల్లెడ రామకిషన్ రావుగారును ప్రజాసంస్థలకు వేలకొలది ద్రవ్యాన్ని దానముచేసినది పాఠకులు మరచిపోలేదు. ప్రజా సేవ చేయుదాతలను ప్రజలెన్నటికిని మరువరనుటను ప్రత్యేకించిచెప్పవలసినపనిలేదు. సికింద్రాబాదులో ఒకరు మునిసిపాలిటీకిగాను మార్కెటు కట్టించియిచ్చిరి. అది దండుగగానే కనబడుచున్నది. అటుగాక మనదొరలు, మన సావుకార్లు, మార్వాడీలు, కోటీశ్వరులు, సంతానము లేనివారు, తమద్రవ్యాన్ని ప్రజావిద్యకు ఆరోగ్యానికివినియోగించవలెను. ఈరెండే ఈకాలములో ఈరాష్ట్రములో అధునిక ద్వంద్వ సంతానములు.

మొన్నటివారములో నల్లగొండలో జరిగిన వైదికాంధ్ర బాలికాపాఠశాలా విషయమునుగురించి వేరుచో వార్త ప్రకటింపబడినది. గొప్ప లక్షాధిపతులైన శ్రీయాదగిరిరావుగారును వారి సోదరులును ఇంచుమించు ౧౫౦౦౦ రూ. విలువ చేయుభవనాలనువిద్యకై—అందులోను నూటికిద్దరే చదువనేర్చిన స్త్రీజాతికై— దానముచేసిరంటె వారినెంత పొగడినను లోపములేదు. రాజాబహద్దరు వేంకట రామారెడ్డిగారు వారినుద్దేశించి సభలో ఇటుచెప్పిరి. "వీరుమాటకారులు కారు. క్రియాచరణులు. వీరి ద్రవ్యము ఉత్తమ విధానముపై వినియోగమైనది. వీరింకను లక్షలకొలదిగా సంపాదించుచుందురుగాక. వీరిట్లే వేలకొలదిగా ప్రజాహిత సంస్థలకు దానముచేయుచుందురుగాక"

మేమును "తథాస్తు, తథాస్తు" అని నిండుమనస్సుతో అనుచున్నాము.

"కుర్వన్నేవేహ కర్మాణి
జిజీవిషేచ్ఛతం సమాః"

అన్నారు మనమహర్షులు. అదే ఆశీర్వచనము శ్రీయాదగిరిరావు సోదరులకు వర్తించుగాక అని కోరుచున్నాము.

"తెలంగానా దినపత్రిక"

ఈపత్రికవిషయమున గోలకొండపత్రికలో విజ్ఞప్తివెడలినప్పటినుండి ఆంధ్రదేశములోని వివిధ ప్రాంతములనుండి అభినందనములును, పద్యములును, ఉద్యోగములకొరకుసూచనలును, దరఖాస్తులువచ్చుచున్నవి. ఇదిచాలప్రోత్సాహకరము—అభిమానము చూపుచున్న ఆంధ్రసోదరులకు వందనములు, పత్రికవిషయమునఏర్పాటులు ఆలోచించబడుచున్నవి— కట్టుదిట్టములైనతరువాత వివరములు ప్రకటింపబడును. చాలఏర్పాటులుజరిగినతరువాతగాని నిర్ణయము వెలువడజాలదని మనవిచేయుచు మరలమరల కృతజ్ఞత తెలుపుకొనుచున్నాను—

మాడపాటి హనుమంతరావు
(గోలకొండపత్రికా సంఘ పక్షమున)
కెం-ు-౧౯౪౧

హైదర్ నవాజ్ జంగ్ జూదీపసీదులో

సుకేదక్కను పత్రికాకౌముఖపత్రముపై ౨౪ తేహరుసాడు ము.ఘ.వ. నిజాంప్రభువుగారు ఆనతికారరీత్యా యీవిధముగా సెలవిచ్చినారు:—

అతడు హైదరాబాదునుండి ఢిల్లీపోకముందు దక్కను మాతయొక్క ఫాతిహాకొరకురాదలచినా ననితనకోరికనుమాకు తెలిపినాడు, అదేప్రకారముఅతడు గతగురువారంనాడు అసర్ (నాల్గుగంటల) వేళవచ్చి మొదటకొండారకారకుల(ప్రార్థన దేవుని యింటి(మసీదు)లో చేసినాడు. తరువాతపవిత్రముగ కోర్టుక్రిందనిలబడిఫాతిహాచదివినాడు. తరువాత ఢిల్లీపోయినాడు— ఇట్టినిష్టాపరుడగు ఒకవ్యక్తియొక్క—రాకమాకు ఏలవచ్చినదనగా. ఇతడు దక్కను మాతి వ్యాధిగ్రస్తురాలైయున్న కాలములో గతవత్సరము హాస్పిటలులోపల ఆమెఆరోగ్యవార్తల విచారించియుండెను. ఆమెయొక్క సుగుణములను మెప్పుకొనువాడుగా నుండెను— అంతేకాక కొమకుకూడఅర్పించుకొనియుండెను.

ఎట్లయిననేమి, మేముఅతనికి పూలవారమిచ్చి పంపితిమి. హైదరాబాదుఅతనికి స్వస్థానమైపోయినదికనుక అతనినిమరల హైదరాబాదులో నేచూడగలమనియు దూరముగానుండజాలడనియు మేము ఉంటిమి. ఈవాక్యమునుఅతడునిని కన్నీరునించి మావిషయమునకృతజ్ఞతచూపి నాంపల్లిస్టేషనుకై ప్రయాణమై మాదృష్టికిఅంతర్ధానుడయ్యెను. అచ్చట అతనికి వీడ్కోలువిందు ఏర్పాటుచేయబడియుండెనని మాకు తెలిసినది—

ఎట్లయితేనేమి, అతనిరాజభక్తిపూర్వకములగు సేవలను మేము ప్రశంసాదృష్టితో చూచుచున్నాము—

సహాయక తహసీలుదారుల నియామకము

హైదరాబాదు—దక్కను ౧౪అగష్టుగార్ఘ౧:

ఈసంవత్సరము సహాయకతహసీలుదార్లు తహసీలులోనుతియు బందోబస్తునందు శిక్షణపొందినచ్చినారని, వాండ్లను ఈక్రిందిజిల్లాలలో శిక్షణకు పొందుటకు నియామకము జర్పబడినది—

౧ శ్రీరాంచంద్ర నారాయణ అష్టాజ- జిల్లా కరీంనగరము ౨ సయ్యద్ మహమద్ అసర్ ఖాన్ రజ్వీ- జిల్లాబాగాయతు ౩ మహమ్మదు హామిదు ఇబ్రహీమాన్— జిల్లావరంగల్ ౪ మహమ్మదు పుమరుమహజరు— జిల్లానిజాంబాదు ౫ కాసీముమహమ్మదు మహబూబుకహిమాన్ - జిల్లాఉస్మానాబాదు ౬ సహేలు జాదవిరాయకొదయఅలీఖాన్. జిల్లామెదకు ౭ కేశవరెడ్డి— జిల్లారాయచూరు ౮ మహమదు ఫర్దీమిర్జా— జిల్లానల్లగొండ ౯ సయ్యదు మహమదుహుసేని— జిల్లానిజాంబాదు ౧౦ బాలాక్రిష్ణరావుగంగాఖేదుకర్— జిల్లాఔరంగాబాదు ౧౧ కతారాంరావుపాడుకేకర్. జిల్లాబీడు గాబాదు.

గజాననోత్సవం అపుదల

(ఓ. వి.)

హైదరాబాదు తేరూబల్యాబాదు— కంసీర్ గంజులో— ప్రతిసంవత్సరం భాద్రపదమందు శ్రీగజానన (ఆయుర్వేదౌషధక టీరములో.)వార్షికోత్సవము వి-యల్-శివశంకరరత్నమ్ వైద్యగారి వైద్యాలయమున జరుపబడుచుండెడిది. ఈ వత్సరవార్షికోత్సవము జప్పుటకు దానికిఅధిపతియైన ముగా, ఒకగొప్పఆటంకము సంభవించినది— వైద్యనిపుణులు వైద్యరత్నమ్ గారి ధర్మపత్నియగు శ్రీమతి శంకరమ్మగారు దేహాంతముకొందినారు శ్రీమతి గారికాలధర్మము అపుదలకు కారణమైనది.

అనావృష్టి వార్తలు

అనావృష్టిచే పునాసపైరులు పూర్తిగ ఎండి పోవుటయు, చెరువుకుంటలలో నీరు లేకుండుటయు, పశువులకు పచ్చిగడ్డి లేకుండుటయు ఈ బాధలు నల్లగొండజిల్లాలో హుజూరునగరం తాలూకాలోని పత్తేపురం, అచ్చుట్లపురం గ్రామములలోను, వరంగల్లుజిల్లాలో ఇల్లందు తాలూకాలోని తిమ్మారావుపేటలోను, ఖమ్మంమెట్టు తాలూకాలోని కొండపల్లి ప్రాంతములోను ఉన్నట్లు వార్తలు చేరినవి.

పత్తేపురంవిలేఖరి ధాన్య మునికాక ఆయినందున సర్కారు ఉద్యోగస్థులచేతను ప్రభుత్వమువారు దృష్టిపరచినారుగాని, పటేలు పట్వారీలక్కలు మార్పలేదనియు, రైతులకుమాఫీలిచ్చి మకాచారప్రకారము పటేలుపట్వారీలకు ఫ్కలుదారల ఆర్జిలను సూచించినాడు.

తిమ్మారావుపేటలో అటవీశాఖాధికారులు మేతకై వెళ్ళిన పశువులకొరకై డబ్బువసూలుచేసి నట్లు ఒక విచార్యవమును తిమ్మారావుపేట విలేఖరి తెలిపినాడు.

కొండపల్లి ప్రాంతపు విలేఖరి ప్రభుత్వము వారు ధాన్యముల ధరలు పెంచకుండ ఒక హద్దు నేర్పాటుచేసి, కూలిజనులకు కూలిపని కలిగించవలెనని కోరినాడు.

ఖమ్మంమెట్టులో తిను బండారముల ధరలు పెంచినందున దుకాణములలో జరిగిన దోపిడీని ఆంచి వరంగల్లు ధాన్యపు మార్కెట్టులోని వర్తకులు ధరలను తగ్గించుటకై ఆలోచించినారని వరంగల్లు విలేఖరి మొన్న తెలియజేశాడు వార్త పంపించినాడు.

నల్లగొండ జిల్లాలోని సుమారు ౩౦ గ్రామాల నుండి ౨ వేల ప్రజలు నల్లగొండకు వచ్చి తమకు ధాన్యములనిప్పించవలెనని సర్కారువారితో విన్నవించుకున్నారు. వారు దిక్కుమాలిన, ఆకలిచే బాధపడుచున్న అమాయక రైతు, కూలి సోదరులు. వీరిపోవడకను ఆదరించువారు లేరు. వారిని ఇప్పటివరకు జీవించియున్న కష్టము చేయుటకు చేతగాని పెట్టుబడిదారులే అప్పటికి నచ్చలేదు. వారి వడ్డి బాకీలతో అధికారులుగ నున్న మానవులే వారిమీద దయచూపుటలేదు.

బీదలకు సహాయము చేయుచున్న భాగ్యవంతులు ధరఖాస్తులు పెట్టి మంజూరై వడబ్బును పేదలకిచ్చుటకు ప్రభుత్వంవారి నుండి తీసుకొని ఏకాంతముగా ఇచ్చి జగముద్యును త్యాగం చేయుదురని మా అభిప్రాయము.

కాన స్థానిక సంఘ నేతలు గారే స్వయముగ గ్రామములను తిరిగి పేదలకు కావలసిన సహాయము చేయుటకు గాను గ్రామములకు వెళ్ళి ఇప్పించవలెను. లేదా పేదలకు ఈ దిన సంగతి తెలిపికొనవలెను. ఇట్లు చేసినగాని దానము పేరిట ఇచ్చిన ధనము సద్వినియోగము కాజాలదు.

మొన్న టినుండి నల్లగొండతా॥ రైతులకు ఎం

దుగడ్డి తెప్పించి విక్రయించుచున్నారు—దానిని పశువులు తినవట, తినినచో రోగాలు ఎక్కుడవుండో వచ్చి వాటిమీద వాలికచుచునట. అందుకుగాను రైతులు శ్రేష్టమైనది తెప్పించుమని ప్రార్థించుచున్నారు. అవ్వల్ తాలుక్దారు గారు అగడ్డిని తిరిగి పంపెదమని అన్నారట.

నల్లగొండపట్టణములో కలరా మొదలైనది—కొన్ని మునకు కెదురెదు చనిపోవుచున్నారు.

క్షామనిర్మూలన మెటులు?

(ఒక విలేఖరి)

ఈ సంవత్సరం కరువు దేశమంతటను వ్యాపించినది. పైగా ధరలు విపరీతముగా పెరిగినవి. యుద్ధము కూడా ఇప్పుడే చాలాకోరుగా జరుగుతూ ఉన్నది. బీదలు తిండిలేక మలమలమాడుచున్నారు—కావున యీ తరుణములో మన సర్కారువారు దయకలిగి బ్రిటిష్ ఇండియాలో ఉన్నట్లుగా రిలీఫ్ పట్టాభూములలో వారు పెంపవసరములేక చెరువులు, కుంటలు మున్నగు పనులు చేసుకొనవచ్చుననియు, అందుపైన ఎక్కువ వస్తువులు భారాలను కొనబడవనియు, పెంచిచ్చినరొఖ్ఖల రోయారి ప్రజలాయూరిలో నిరభ్యంతరముగ జీవనము చేయగలుగు పాదులుండగలవు. ఇందువలనముగా కరువుకు చేసినపనులు కాలమునకు కలసివచ్చునను పాపెంతగ ప్రతికావున మంచిమంచితనో పాధు లే ర్పడి సర్వదా సుఖజీవులై యుండురు

దరలు చాలా పెరిగినవి

పెద్దముల (గుల్బర్గా), ౨౦-౧౧-౫౦ఫ.

ఈప్రాంతములో వర్షములేక పంటలు—గడ్డి రొండిపోవుచున్నవి— ధాన్యము, బట్టలు మున్నగువానిధరలు చాలా పెరిగిపోయినవి. సాహుకారులు కాలముచూచి బీదలకు అప్పులియ్యడం మానుకొనినారు—ఇంతవరకు ఇక్కడ కలరా వ్యాపించి యుండెను. "ఈ సమయంలో "సీతారామజమాబందీ" రైతులనుండి వసూలు చేసినట్లు తెలియుచున్నది. యిక్కడ గ్రామములో (దక్కన్ లాయబ్రేరి)పేర ఒక గ్రంథాలయము ఏర్పాటుచేయ నిశ్చయించియుంటిమి. దీనికి సర్కారు అజ్ఞ అవసరమున్నదని విని ప్రయత్నము ఆపివేసినాము.

[గమనిక:-గ్రంథాలయముల స్థాపనకై ప్రభుత్వమువారి ఆటంకమేమియులేదు— దానికి ప్రభుత్వమువారి సెలవవసరములేదు—స్థాపితమైన గ్రంథాలయములపై పోలీసువారు ఒక కన్నుపెట్టి యుండవలెనని మాత్రము ఒక ప్రాతగస్తీ కలదు అంతే. గో. ప]

దేశాయి జెయిలులో

డి_హెచ్— దేశాయి గారు అను ఉస్మానియా కళాశాల విద్యార్థిని పోలీసువారు అరెస్టుచేసియుండిరి. ఆతనివిచారణయింతవరకు చేయలేదు—అతనిని హైద్రాబాదు సెంట్రల్ జెయిలులో వేసియుంచినారు.

తిండిలేక విషము తిన్నాడు

మానుకోట తాలూకా

౨౪-౫-౪౧

ఈతాలూకాలో ఇంకవరకు వర్షములు పడలేదు. పశువులకు నీరు మేతలేదు. బీదజనులు తిండిలేక అల్లాడుచున్నారు. పునాసపైరులన్నియు ఎండిపోయినవి, సాహుకారులు అప్పులిచ్చుటలేదు. బీదజనులు గుంపులుగుంపులుగ చేరి సాహుకారులదగ్గర అధికారులదగ్గర మొరపెట్టుకొంటూవున్నారు.

ఈతాలూకాలో నర్సింహులపేట అను గ్రామములో ఆకలిబాధకోర్వలేక ఒక కుటుంబములోని నలుగురువిషము తిని చనిపోయినట్లు తెలియుచున్నది.

మహారుకోయిలకుండికి శ్రీ కటకిష్ణరావుగారు రావులరం గారెడ్డిగారును అన్నదానము చేసిరి—

శ్రీకృష్ణగ్రంథాలయము యొన్నికలు ఇంతవరకు జరుగలేదు.

ఆకలిచే ఆత్మహత్యా ప్రయత్నము

రాయిమాధావరం తా॥ యిల్లందులోనిది ఈగ్రామం అహమదు అలీఖాన్ గారి బంజరుయిది బొత్తిగాని స్వారయుయినభూములు పునాసపయిర్లు బొత్తిగా నేమాడిపోయినవి ఒకగొల్లవాడు ఆతనికివలుగురుపిల్లలు భార్య వీరలఎచటతిరిగినను కూలిపనులు దొరకవందున ౫ రోజులనుంచి వుపవాసముండిరి. అన్నము తెచ్చిపెట్టునాయని అనిఘోషించుచున్న తనబిడ్డలకుధ్యాధ అనుమాడలేక అర్ధరాత్రివేళలేచి పుచ్చుపోను కొనిక్రొవాడి తన్నుకొనుచుండగా తనభార్య మేల్కొని కేకలువేయగా, యిరుగుపొరుగువారు వచ్చి ప్రాణము రక్షించిరి.

ఓరుగల్లు

జిల్లా ఆంధ్రజనసంఘము

"౧౧-౧౨-౧౩౫౦ ఫసలీ తారీఖులోగా ఓరుగల్లుజిల్లా తాలూకా సంఘములన్నియు, పురసంఘములు. జిల్లాసంఘకార్యనిర్వాహక సభ్యులు ౨౨ గురులో నొక్కరిపేరును జిల్లాసంఘాధ్యక్షతకై సూచింపవలెను— జిల్లాసంఘ కార్యనిర్వాహకసభ్యులందరు దిశంబర్ ౧౩౫౦ఫ॥ శుక్రవారంపగలు ౧ఘంటకు హనుమకొండలో కార్యదర్శి గృహమునందు సమావేశముగాబోవు కార్యనిర్వాహకసభకు దయచేయ ప్రార్థితులు.

ఇట్లు విన్నవించువిధేయుడు

పరిటేల సూర్యప్రకాశరావు

జిల్లాసంఘ తాత్కాలిక కార్యదర్శి"

భారతదేశంయెడ బ్రిటనుఅశ్రద్ధ

బ్రిటిషు పత్రిక యొక్క హెచ్చరిక

"బ్రిటిషు పరిపాలకులు చేసిన పొరపాటుల న్నింటిలోను, యుద్ధప్రారంభమందు కాంగ్రెసు వారిచేసిన సహాయమునకు ఒప్పుకొనకుండుటవంటి ఘోర మైనట్టియు, అంతములో ఉపద్రవకరమైనట్టియు పొరపాటుమరొకటి కనిపించదు. పోయినయుద్ధములో ఐర్లెండులో నడిపించిన వ్యవహారముకూడ ఉపద్రవకరముగనే ఉండెను. కాని అపుడు ఐర్లెండులోని అతివాదపక్షము బ్రిటిషు రికోలకై పోరాడుటకెన్నడును ఇష్టపడియుండలేదని సాకుచెప్పవచ్చును. భారతదేశసమస్య ఐర్లాండుసమస్య కంటెవేరుగానుండును. దీనివిషయంలో ఐర్లెండు విషయంలో చెప్పిన సాకువంటిదేదియు చెప్పవీలులేదు. ఎందుకనగా కాంగ్రెసుఫాసిస్టులయెడ బద్ధవైరము గలిగియుండెను. మరియు ఆయుధములులేకుండ స్వాతంత్ర్యము ఉండజాలదను నవయుగపు మూలసత్యమును గ్రహించెను. అది బ్రిటిషుపక్షమునచేరుటకు ఇష్టపడుచుండెను."

"బహుశా భారతదేశంలో జనులఅభిప్రాయమువల్ల బాధలేదని మనపరిపాలకులు నమ్ముచుండవచ్చును. ఇండియాకు కొద్దిమంది అధికారులను పాండ్యవారలే ఒప్పుకొన్నందువల్లను, సామాన్యజనులు యుద్ధముచేసేవారలుకాదు. కనుకను, భారతీయులు తిరుగుబాటుచేసెదమని బెదరించినప్పుడు మనఅధికారులువారలను నిర్దయముగ చూచుటకు అలవాటుపడినారు. పరిపాలనను సాగించుటకు కావలసినంతమంది భారతీయులను వారెప్పుడైనను క్రయముచేయగలరు. భారతదేశము దరిద్రదేశముకాబట్టి యుద్ధయంత్రాలయములను పాశ్చాత్యులు ఎంచుకొనరను నమ్మకము నునగలదు. మన మెచ్చుకొనుచో వస్తువులు తయారుచేయుంచుటకు భారతదేశమందలి ధనవంతులు సంసిద్ధులుగా నేరున్నారు. ఇట్టుతలచుటకంటె అవివేకమేదియులేదు.

"ఎల్లప్పుడును ముసల్మానుల స్నేహముననైయత్నించినభాగములవల్ల ఉపద్రవములు కలిగినవి. సమీపప్రాచ్యప్రాంతములో దానికి నిదర్శనములు కలిగినవి. అక్కడ హిట్లరు గారిప్రచారములో మనకంటె ఎక్కువలక్ష్యత్యముల వైనకాలు [ఉత్తరాలుమాత్రముకాదు] పెట్టబడినవి. పర్మనీవారు ౧౫౦ఏండ్ల బ్రిటిషుపరిపాలనమునుచూపి, బ్రిటనువల్ల భారతదేశానికి కలిగినలాభములను లెక్కచేయక, భారతదేశములో జనులెక్కువమంది చాలనీచమైన దారిద్ర్యము ననుభవించుచున్నారనియు, ... నిరక్షరకుక్షులనియు, బ్రిటనుదేశమును దబ్బుపెట్టుబడిపెట్టుటకు తగినచోటుగా మాత్రమే ఉపయోగించుకొన్నదనియు, ఇప్పటికిని అదే ఆ మునుపటి ప్రతిపటి వడ్డీగా ౫౦కోట్ల పౌనులను సంపాదించుచున్నదనియు, అయినను, ఆదేశమును సివిల్ సర్వీసు ఉద్యోగస్థులు పాలించవలసిన కాలనీగామాత్రమే భావించుచున్నదనియు, ఆఉద్యోగుల వేతనాలను భారతీయ ప్రజలే భరించుకొనవలెనని యు ఆక్షేపించవచ్చును.

౧౯౧౯నుండి బ్రిటిషు విధానము భారతీయ స్వాతంత్ర్యమునకు చేర్పు బాటను త్రొక్కించబడినదను మాటను జర్మను ప్రచారములో చెప్పరు. భారతీయులలో రేడియోలను వినువారలకుకూడ అమాటస్ఫురించదు. తమనాయకులు జైళ్లలోనున్నారనియు, భారతదేశము తనకు కాబట్టని యుద్ధములోనికీడ్వబడినదనియుమాత్రమే వారెరుగుదురు.

"భారతీయసమస్యను పరిష్కరించుటకు సూచనలుచేసినప్పుడెల్ల దాని చిక్కుకు అంతులేదనియు, ఇండియాలో ఉండేదానికిదక్క మరెవరికిని అదిఅర్థముకాదనియు చెప్పుచుందురు.

"నేడు సమస్యచిక్కులేనిదగుచున్నది. క్రమవికాసమొందుచున్న బ్రిటిషు సామ్రాజ్య మనుగడను, దీనికంటెఎక్కువ క్రూరములైన సామ్రాజ్యకాంక్షలవల్ల కలుగగల ఉపద్రవాలను లెక్కచేయకుండ తనవ్యవహారములను తానేచూచుటకై హక్కును కోరుచున్న భారతీయ దేశమునకును ఉండే సంపూర్ణమయంత చిక్కులేనిదికావచ్చును. డొమినియన్ స్టేటసుకు ఒక తేదిని నిర్ధారణగాగడువుపెట్టి, సైనికాఖాఆర్థికశాఖలకంటె ముఖ్యాధికారాలను భారతీయులప్రతినిధులకిచ్చుచో కాంగ్రెసు ఇప్పుడుఅంగీకరించునా!" అని "న్యూస్టేట్స్ మన్ అండ్ నేషన్" అనే బ్రిటిషుపత్రికలో ఒక సంపాదకీయమందు వ్రాయబడినది.

తుదకు మతవర్గాలనుబట్టి ప్రతినిధుల సెన్సుకొనుపద్ధతితొలగించి, ఆర్థికవృత్తులనుబట్టి ప్రతినిధుల సెన్సుకొనుఏర్పాటు చేయవలెననియు, ఫెడరేషను వచ్చినపుడు కేంద్రప్రభుత్వముకంటె రాష్ట్రాల ప్రభుత్వాలకు ఎక్కువఅధికారాలిచ్చినచో కాంగ్రెసుకు అత్యధికమైన అధికారమున్న ముసల్మా

శ్రీవైష్ణవ గ్రంథాలయ ప్రారంభోత్సవము

వృష సం॥ శ్రా॥ బ॥ ౧౩, ౧౮ సెప్టెంబర్ ౫౦ సాయంకాలం ౫ గంటలకు హైదరాబాదు దక్కను నగరంలో సీతారాంబాగు సెనుక నవగ్రహాలబస్తీలో శ్రీవైష్ణవ సంఘపక్షమున శ్రీ డాక్టర్ కె-రంగాచార్యులుగారిచే పైగ్రంథాలయప్రారంభోత్సవము జరుపబడెను. సురవరం ప్రతాపరెడ్డిగారు కవిరాజశివవల్లభుగారు మొదలగువారుపన్యసించిరి, సంఘపక్షమున రామానుజసేవాదళ మొకటి స్థాపింపబడెను. గ్రంథాలయముకొరకు యీక్రిందనుదహరించినవారు విరాళములొసగిరి

౧ శ్రీమాన్ విద్వాన్ కొండూరు విష్ణుచిత్తమాచార్యులుగారిస్మారకార్థము కొండూరు నరసింహాచార్యులుగారు ౨౦౧౮ విలుగల గ్రంథములనున్న నగదు ౨౫ రూప్యములున్న విరాళమొసగిరి ఇట్లేకొన్నవారల పేరులును, వార లిచ్చినగ్రంథాలున్నచో రూపాయలలో వాటివిలయున్నూ, నగదిచ్చినచో అవియు నువరుసగా క్రింద తెలుపబడినవి:-

శ్రీమాన్ పం. తిరువెంకటాచార్యులుగారు, ౧౫౦. ౧౦౫ సు-౫ పం. వెంకటవరదాచార్యులుగారు, ౧౧౦౦. ౨౫ డాక్టర్ కె. రంగాచార్యులుగారు ౧౫౦. శృం. రామానుజాచార్యులుగారు, ౧౨-౨. ౫ గో. శ్రీనివాసాచార్యులుగారు, ౧౬-౧౫ పె శ్రీరామాచార్యులుగారు ౧౨-౮, ౧౫ కె.జగన్నాథాచార్యులుగారు ౧౩౦ కాం వెంకటరంగాచార్యులుగారు, ౧౬ శృం-కృష్ణమాచార్యులుగారు, ౧౧౧ కాం-కృష్ణమాచార్యులుగారు ౧౧౦,౯ గో-రామానుజాచార్యులుగారు ౧-౨౫,౫ రాఘవేంద్ర పూజారిగారు, ౧౧౫ డి-రంగాచార్యులుగారు ౧౧౦, ౧౨ పె-రంగాచార్యులుగారు, ౧౮ గో- వెంకటాచార్యులుగారు, ౧౫,౫ పం-వెంకటాచార్యులుగారు, ౧౪౦,౫ గో-కొండమాచార్యులుగారు, ౫ ఏ-లక్ష్మీనరసింహాచార్యులుగారు, (అల్వాల్) ౧-౨౫ శ్రీరంగం అప్పలాచార్యులుగారు, ౧౧౨ ఠాకూర్ భక్తమహారాజ్, ౧ ౧౦ న-కృష్ణమాచార్యులుగారు. ౧౧ పె- తిరుమలాచార్యులుగారు ౧౫ బాలాజీగారు ౧౧ కే.కృష్ణయ్యగారు ౧ సరిపల్లి విశ్వనాథశాస్త్రి గారు, ౧౧౫ శృం రాఘవాచార్యులుగారు, ౧౧ కె వెంకటనరసింహాచార్యులుగారు, ౧-౨ పంద్రపాడి గోపాలరావుగారు, ౧౧ రతన్ సింగుగారు, ౧౧ సత్యనారాయణగారు, ౧ ౧ లోకబంధుజీగారు, ౧-౨,౧౦ పం. శ్రీనివాసాచార్యులుగారు, ౧౧,౧౮గుడిమెళ్ళపురుషోత్తమాచార్యులుగారు బాలురావుగారు ౧౧ రాజానిత్యానందగారు, సంఘీ ౧౧౦ బద్రివిశాలుగారు, ౧౫ ప్రహ్లాదరాయ సంఘీగారు, ౧ ౫ కాం- వెంకటాచార్యులుగారు, ౧౧ పి-రామాచార్యులుగారు, ౧౧.

శ్రీమతులు: పి-వెంకటలక్ష్మమ్మగారు, ౧౧౫ కాం-శఠకోపమ్మగారు. ౧ ౨ పం వెంకటమ్మగారు. ౧-౨౫ పం-ప్రవాళవల్లి తాయారమ్మగారు. ౧౧౦ గుడిమెళ్ళరంగమ్మగారు, ౧౩ కం-తాయారమ్మగారు, ౧౩ తా- సీతమ్మగారు, ౧౫ పం-రంగనాయకమ్మగారు, ౧-౨ కాం-ఆండాళమ్మగారు. ౧౮ రంగమ్మగారు, (అల్వాల్.) ౧౩౫ మనోహర్ ప్రసాద్ సక్సేనా దేవిగారు, ౧౩ కలావతిదేవిగారు, ౧ ౫ రాందులారిబాయిగారు, ౧౫ శృం-యశోదమ్మగారు, ౧౫ వేదాలతాయారమ్మగారు. ౧౫ తంగాల లక్ష్మమ్మగారు, ౧౫ ఒకవిదుషీమణి (గుప్తదానం) ౧ ౬౫

(ఈపట్టీలలో అణాలు కనబడవలేదు.

శ్రీవైష్ణవసంఘపక్షమున శ్రీవైష్ణవగ్రంథాలయమునకు విరాళములొసగిన శ్రీ పురుషులకు అనేక ధన్యవాదములు.

మొత్తం గ్రంథముల విల ౩౩౫-౧-౨-౦	మొత్తం నగదు ౨౩౫-౯-౦

ఇట్లు, వ్యారక శ్రీరామాచార్యులు, శ్రీవైష్ణవసంఘ కార్యదర్శి.

ఛత్తారీ నవాబుగారు

హైదరాబాదు ప్రధానామాత్యపదవిస్థానున్న ఛత్తారీనవాబుగారు ఆగస్టు నెలతుదిలో అనగా (ఇంతవరకే అయిపోయినదేమో) తమపెద్ద కుమారునివివాహమునకై యూరోపునుండి ఢిల్లీలో ఆగ్రా, అలీగఢ్, ఢిల్లీనగరాలకు వెళ్లి అచ్చటినుండి హైదరాబాదుకు వెళ్లుతుం చేయనున్నారు.

వైదికాంధ్ర బాలికావసతిగృహము

రాజా వెంకటరామా రెడ్డిగారు ప్రారంభోత్సవముచేయుట

న ల్ల గొం డ

(స్వ-వి) ౧౮ ఆగష్టు ౧౯౪౧

౧౮ సోమవారము రాత్రివారమునాడు నల్లగొండ పట్టణములో ఒకనూతన చైతన్యము ప్రారంభమయ్యెను. నల్లగొండపట్టణములో అత్యధిక కొరలు ను వితరణశీలురును, ఉత్తమస్వభావులును, ప్రజా సేవాసక్తులునగు శ్రీ దోమలపల్లి యాదగిరిరావుగారు బైదికాంధ్రబాలికాపాఠశాలకు సువిశాలమగు ఒక భవనమును దానము చేసిరి. ఈ భవనమునకు దానికి సంబంధించిన ఆవరణము మరమ్మతు చేసిరి. అంగణములో ఇటీవల రు ౧౫౦౦ రూ॥ వ్యయము చేసి కొన్ని గదులను నిర్మించియిచ్చిరి. ఈ భవనములో సుమారు ౫౫ మంది బాలికలు విద్య నభ్యసించుచున్నారు. ఈ బాలికలకు శ్రీ భద్రదేవుగారును, ... మొదలగువారు హిందీ తెనుగుభాషలలో నేర్పుచున్నారు. అంతేకాక బాలికలకు అల్లికలు, కుట్టుపని, కత్తిరించుట మొదలగునవి నేర్పుచున్నారు. అట్టి బాలికాపాఠశాలా ప్రారంభోత్సవమును భవనప్రవేశోత్సవము శ్రీ రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారి హస్తములచే కావింపబడెను. హైదరాబాదు నగరమునుండి సుమారు ౩౦ మంది వాయకులు, ప్రజాసేవకులు వచ్చియుండిరి. ముఖ్యముగా పేర్కొనదగినవారు శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, మాడపాటి హనుమంతరావు, బూర్గుల రంగారెడ్డి, బి. నారాయణరెడ్డి, కొండా వెంకటరావు వారిభార్యలు ... సొసైటి బాలికలు, వెంకటస్వామినాయకులు, ... శ్రీనివాసరావుగారు, ... దేశపాండ్యగారలు.

సభ ౧ గంటలకు ప్రారంభమయ్యెను. ఈ సభకు రాజాబహద్దరుగారు ప్రారంభోత్సవము చేయుచు ఈ క్రిందివిధముగా ఉపన్యసించిరి.

రాజాబహద్దరుగారి ఉపన్యాససారము

నేను ఆంధ్రభాషలో ఉపన్యాసము చేయుటకు అలవాటు లేకపోయినందులకు మీరు క్షమింతురని తలచుచున్నాను.

రాత్రినుండి శారీరము కొంతఅస్వస్థముగా ఉండెను కాని నేను రానిపక్షమున మీ అందరికి ఆశాభంగముగా నుండునని తలచి డాక్టరు రంగారెడ్డిగారిని వెంటనుంచుకొని వచ్చితిని. నూతనముగా ప్రారంభించిన ఈ ఉత్సవములో మీ అందరివలన సంతసించుచున్నాను.

నల్లగొండలో ఉదారపురుషులగు శ్రీ యాదగిరిరావు, నరసింహారావు సోదరులవంటివారిప్పుడు ఇట్టి ఉత్సవములలో పాల్గొనుట యెంతయు సంతోషము. ఈ ప్రారంభోత్సవమునకు ఆహ్వానించి నన్ను గౌరవించినందులకు వారికి నా వందనములు.

శ్రీ యాదగిరిరావు సోదరులతో నాకు పరిచయం లేదు కాని వారి తండ్రి గారగు శ్రీ దోమలపల్లి రామకిషన్ రావు గారిని నేను బాగుగా ఎరుగుదును. వారి సత్కార్యములు, పాఠశాలలు, వసతిగృహములు మొదలగునవి ఇప్పటికి మన స్మృతిపథమున నిలిచియున్నవి. మాటలలో కాక కార్యములలో చూపువారు. కాని దేశకార్యములకు ఇంతటి ఉదారబుద్ధితో సహాయము చేయువారు అరుదని చెప్పవలెను. వాయువులే మీ నగరములో ఇట్టి ఉదారభావముకలవారికి దయామయుడగు ఈశ్వరుడు ఇంక నధిక ఐశ్వర్యము నిచ్చుచుండును.

కేవలము పుస్తకజ్ఞానమునకే పరిమితమైయున్న పక్షమున వాసనవిద్యలకు వ్యర్థులను తయారుచేయును. అట్టి విద్య ముఖ్యముగా బాలికలకు సత్కార్యములకు వినియోగింపబడని పక్షమున నిరుపయోగమేకాక నష్టదాయకము కూడ అగును. శ్రీయుతులు గోపాలరెడ్డి, వెంకటరంగారావు గార్లయొక్క మాటలు గ్రహించ దగినవి.

బాలికల విద్య ఈ కాలమున చాలముఖ్యమైనది వసతిగృహనిర్మాణము స్థాపనము ఉన్నత కార్యములు సాధించుటలో ముఖ్యాతిముఖ్యము. స్త్రీలకు ఇప్పటికే అవకాశములు కలిగెను. సంగీతము గృహనిర్వహణము, చిత్రలేఖనము, కవిత్వము మొదలగు లలితకళలు నేర్పి వారినుందుకు స్త్రీలను గృహిణులుగా చేయవలసిన భారము మనపైనున్నది. ఇటీవల హైదరాబాదులోని లలితకళాసంఘము యొక్క ప్రారంభోత్సవసందర్భమున వచ్చిన యొక నృత్యవిద్యాకోవిదులగు వారు, నాట్యము చేసినందులకు అయిదునూర్ల రూపాయలు సంపాదించిరి. ఆ బాలికల పాఠశాలలలో బాలికలకు ఉత్తమములగు అన్ని విషయములలో శిక్షణ నీయవలెనని నా సూచన.

మనదేశములో ముఖ్యముగా నల్లగొండ జిల్లాలో జనసామాన్యమును పీడించుచున్న దురభ్యాసము మద్యపానాభ్యాసము. బ్రిటిషిండియాలోని కొన్నిజిల్లాలలో మద్యమును నిషేధించినారు. అట్టి ప్రాంతములలో ... రాజధాని ప్రభావమున మద్యనిషేధపద్ధతిని అమలుపరచినచో, ... ఎక్కువగా వేసినపుడు వారికి వరములు లభించినవి. మనదేశమున ఈ దురభ్యాసమువల్ల సామాన్యజనులు దారిద్ర్యము పాలైయున్నారు.

హైదరాబాదులోని రెడ్డిబాలికలవసతిగృహమున ఈ జిల్లా బాలికలు చాలమంది యున్నారు. మీరు స్థాపించుచున్న వసతిగృహముగూడ అభివృద్ధికి రాగలదని నమ్ముచున్నాను.

ఇటీవల దేశమునవర్షములు పడక జనులు చాల భీతావహులైయున్నారు. దేవుడు దుస్థితి నేను మార్గము చూపినాడు. దైవమును ప్రార్థించుటయే మార్గము గాక మీరందరూ ఈ విషయమున పరమాత్ముని ధ్యానించి సహాయము పొందెదరు గాక!"

రెడ్డిహాస్టెలువారి యెదుట.

సాయంకాలము ౫ గంటలకు రాజాబహదరుగారు రెడ్డిహాస్టలువారియెదుట ఇట్లుపన్యసించిరి

మీరు ఈహాస్టలుద్వారా పనిచేయుచున్న సంగతి సంతోషప్రదము. సుమారు ౫౦ మందికి హాస్టలులో భోజనవసతులున్నవి. ... విద్యార్థులందరు విద్యాభివృద్ధికై సర్వ ప్రయత్నములు చేయవలెను. సర్వశ్రేష్ఠమైన ప్రధానము ఆరోగ్యమును బాగుగా కాపాడుకొనుట శారీరకశక్తినివృద్ధిచేసికొనుట అవసరము. "వందేమాతరం" వివాదమున బాలురు సమ్మెకట్టిరని మీకు ప్రకటించగా చెప్పకొనినారు. అటువంటివాటిని నేను ప్రోత్సహించజాలను. నేను మీకు చెప్పునవి రెండుముఖ్యవిషయములు.

౧ హిందూముసల్మానులయొక్క ఒకరితో నొకరు భ్రాతృభావముతో మెలగవలెను.

౨ మీవిద్య పూర్తియగువరకు రాజకీయములలో ప్రవేశించరాదు.

ఈ తత్త్వములను మీరు దృష్టిలో నుంచుకొనని పక్షమున కష్టనష్టములపాలగుదురని హెచ్చరించుచున్నాను. మీవసతిగృహ విద్యార్థులకు శక్తికొలదితోడ్పడుట సంతోషదాయకము.

(గమనిక. బాలురకు రూ ౧౫౦ లు రాజాగారు దయచేసిరి)

వార్షికోత్సవసభలో తుదియుపన్యాసము

రాత్రి ౯ గంటలకు శ్రీ రాజాబహద్దరుగారు వార్షికోత్సవసభలో తుదియుపన్యాస మిట్లు చేసిరి.

"శ్రీసభ జయప్రదముగా జరిగినందునకు నేను కార్యకర్తలను అభినందించుచున్నాను మనదేశమునందు నిరక్షరాస్యత చాల ఎక్కువగానున్నది. ప్రభుత్వమువారు విద్యావ్యాప్తికై కృషిచేయుచున్నారు. కాని వారియొక్క ప్రయత్నము చాలదు. ... కూడ ఉత్సాహముతో పనిచేసి ద్రవ్యము వ్యయము చేయుటకు మనదోమలపల్లి సోదరుల వలె ముందు నకువచ్చినగాని దేశములోని అజ్ఞానాంధకారము వదలిపోలేదు.

ఉన్నతవిద్య అభ్యసించిన బి.ఏ.ఎం.ఏ-లలో కొందరు నిరుద్యోగస్థితిలో కాన్పించుచున్నారు. మనము వృత్తివిద్యలను నేర్చి లాభప్రదములగు ఆ వృత్తులలోను ప్రవేశించి బాగుగా ధనము నార్జించి ఉత్తమకార్యములలో వ్యయముచేసి మనధర్మమును నిర్వర్తించవలసి యున్నది.

మనవ్యవసాయికులు దారిద్ర్యము ననుభవించుచున్నారు-వారిబుణబాధ మహాబాధమైనది-అట్టి నిర్మూలనముకు తగ్గించుటకై మనశాసన నిర్మాణసభవారు క్రొత్తశాసనములచేసి సహాయపడుచున్నారు-నేనును ఆసభలో సభ్యుడుగా నున్నాను ఈ విషయములో నాశక్తికొలది పనిచేయుచున్నాను.

దేశమున విద్యవ్యాపింపజేయు కార్యములో మనకు అవసరమగునది ద్రవ్యము కావలెనే వచ్చుచున్నది-ఉదారభావముకల ద్రవ్యవంతులు ముందుకు రావలయును. మనమందరము శక్తికొలది ధనసహాయము, దేహసహాయము చేయవలయును- దీనికై మనము సొంతవ్యయములను కొంతతగ్గించుకొని ఆ ద్రవ్యమును మనబాలబాలికల విద్యాభివృద్ధికై వ్యయము చేయవలయును.

మనము స్థాపించు విద్యాలయములకు ప్రభుత్వమువారుకూడ సహాయముచేసెదరు-హైదరాబాదులోని బాలికలఉన్నతపాఠశాలను మేము కొన్నిసంవత్సరముల చందాలతో నడిపితిమి తర్వాత ఇప్పుడు ప్రభుత్వమువారు ... సహాయము చేయుచున్నారు-మా బాలికాపాఠశాల మందిరనిర్మాణమునకు మనవారిలో ఒక మహాత్మురాలు ఆరేడువేల రూపాయల వ్యయము చేసి గదులు కట్టించియిచ్చి మహోపకారము చేసినది! విద్య వ్యాపింపవలయును అన్న మనము ఎట్టిత్యాగములకైనను సిద్ధపడవలెను-ఈ మహాత్మురాలు చేసిన ఉపకారము ఎంతగొప్పదో చెప్పవలయునా?

మనము నివసించుచున్న ఈ రాష్ట్రములో మన ప్రభువగు నిజాము ప్రభువర్యుని చల్లని పాలనముక్రింద వృద్ధిమార్గమున శాంతముగా కాలము గడపుచున్నాము మనమందరము కలసిమెలసియుండి సుఖముగా జీవితము గడుపవలెను. నల్లగొండలో జరుగుచున్న ఈ గొప్పసభలో హిందువులు, మహమ్మదీయులు అందరుకలసి కాన వచ్చుచున్నారు. ఇదిచాల సంతోషప్రదమైన సంగతి.

మన ... లు ... మంచిపనులు చేసి చూపినారు-ఇది చాల ముఖ్యమైనపని, వీరు కత్తులుతిప్పుట, కర్రలుతిప్పుట, సూరత్వమును ప్రదర్శించుట సంతోషకరము! వీరి ఈ శౌర్యపటిమ వీరికిముందు రాబోవు భర్తలకు భయము కలిగించకుండుగాక! వీరు తాము నేర్చిన వ్యాయామశక్తిసామర్థ్యములను ఎన్నటికి దురుపయోగము చేయరు! భర్తలు వీరివిరువిధమున మర్యాదతో చూచి, పోషించుచు, అనుసహధర్మచారిణులుగా భావించుచుండినపక్షమున వారు ఈ బాలికలకష్టములకు, కష్టపడవలసినపనిలేదు.

పసిబాలికకు వివాహముచేయు పద్ధతి మానవలెను-వారికిసద్విద్యవచ్చినతరువాత వారికి యోగ్యమగుయుక్తవయస్సుతో వివాహము కావలెను- బాల్యవివాహము నష్టదాయకము-ఇది వారిని వారి దుర్బలశరీరులగు సంతతిని నిరుపయోగులుగాజేసి దేశమును పాడుచేయునట్టి యున్నది ఈవిషయమున మంచిశాసనము జారీఅగుచుండెను హిందూదేశమందు అది అమలులోనున్నది-షక్కద అది రానీయక ... కొందరు శాస్త్రీయులు అడ్డమువచ్చి దక్కనుల వేలకొలది తెలియనివారితో చేయించి తెచ్చినందున అదియుం జరుగకుండెను, ప్రౌఢవివాహములు ఆచరణలోనున్న మతములవారగు మహమ్మదీయులు శాసనసభ వద్దయుకూడ ప్రతికూలపక్షమువహించిరి. నేను వారితో మనకుగలకష్టములవివరించితిని! శాసనము వచ్చినబాగుండెడిది-కానిఅదిరాకపోయినను ప్రజల ఈ దురాచారమును గ్రహించి బాలికలను మంచి వ్యాకరణముగా జేసి తగినవయస్సువచ్చినప్పుడే తగినవారికిచ్చి పెండ్లి చేయుదురు- చిన్నతనమున గల్లిదండ్రులు పెండ్లిచేయబూనినచో బాలికలు నిరాకరించి పెండ్లిపీటలపైనుండిలేచిపోవలెను! అందరికి వందనములు.

౧౭ ౨ ౧౯౪౧

స్థానికీయ గ్రంథాలయము

రాజాబహద్దరుగారు ఉత్సవ సభ సమాప్తమైనతరువాత గ్రంథాలయమునుచూచి సంతోషించిరి. దీనిమందిరమును కిరాయలేకుండ, శ్రీయుత దోమలపల్లియాదగిరిరావుగారి బంధువులగు దోమలపల్లి వెంకటరామారావుగారు గ్రంథాలయమునకిచ్చినారని తెలిసికొని దోమలపల్లివారి ఔదార్యమును శ్లాఘించిరి.

నాటకము

రాత్రి దశావతారం పద్ధతి అను నాటకమును హైదరాబాదునుండి వచ్చినవారు ప్రదర్శించిరి-మరియు ... పత్యవారియొక్క భరతనాట్య ప్రదర్శనమును గావించిరి.

నల్లగొండసభలలో శ్రద్ధతీసుకొన్నవారిలో ముఖ్యులు- శ్రీ గోపాలరెడ్డి వకీలుగారు ... నారాయణరెడ్డి వకీలుగారు శ్రీ ... రంగారావుగారును శ్రీ భద్రదేవుగారును ... యున్నారు

హైద్రాబాదు సంస్థాన బ్యాంకు శాసనము

జాగీర్దారుల శాసనము

కే. శే. అంబాదాసరావు గారు

ఛతారి నవాబుగారికి గాంధిమహాత్ముని అభినందనము

గోలకొండ డైరీ

ముషీరుదక్కన్ వారి ప్రశంస

బాబెహుకూమతు భవనాలు

౧ కోటి రూపాయిలవి

భారతదేశముయొక్క యుద్ధ ప్రయత్నము

శ్రీసూర్యరాయ విద్యానంద పుస్తకాలయ రజతోత్సవము

అధర్వవేదములోని ఉపయుక్తవైద్య విషయములు

వాటిపరిశోధన ఆవశ్యకత

అధర్వవేదమునందు అనేకముఖ్య వైద్యవిషయములున్నవనియు స్వామి వైద్య వాచస్పతి శ్రీ భారతీ శంకరాచార్య (మైసూరు) గారు ఆగస్టు ౧౫ వ తేదీన కాకినాడలో ఆంధ్ర ఆయుర్వేద విశ్వవిద్యాలయ పట్టభద్రుల సంఘముయొక్క సంపూర్ణ సమావేశమునందు ఉపన్యసించుచు చెప్పిరి. వారి ఉపన్యాసములో ఈవిషయానికి సంబంధించిన భాగముయొక్క సారాంశము ఈక్రింద తెలుపబడుచున్నది:

ఆయుర్వేద వైద్యముయొక్క మహిమలన్నియు వేదములందును, బ్రాహ్మణములందును, తంత్రగ్రంథములయందును ఉన్నవి. ఆగ్రంథములను పరిశోధించి వేదములలోని వైద్యవిషయములను ఇప్పటివైద్య విజ్ఞానమునకు సరిగానున్నవాటిని పరిశోధించి ఆయుర్వేద వైద్యములో చేర్పుటకు గొప్పప్రయత్నము చేసినగాని ఆయుర్వేదోద్ధరణప్రయత్నము పూర్తికాజాలదు. మతము పేర జీవించు వైద్యవిద్య అణచివేయబడినది. అందులో ముఖ్యముగా కౌమారభృత్యమువలె ఈగతిపట్టినది. తంత్రవిద్యను దుష్టవిద్యగా గణించుట దురదృష్టవిషయము—అధర్వాంగిరసవేదముయొక్క ఉపవేదమనితలచబడు ఆయుర్వేదోపవేదము ఇప్పుడు ఉల్లేఖించుటలేదు— ఇప్పుడుబరోడాలోను ఉత్తరహిందూస్థానమందలి ఇతరసంస్థానాలలోను ఆచరణలోఉండే అధర్వాంగిరసవేదముఅభిచారవిద్యయను పేరుతో దక్షిణహిందూస్థానములో నిరసించబడినది—చరక, సుశ్రుతాది మాధ్యమికయుగ గ్రంథాలలో ఆహారదోషమువల్లను, మిథ్యాచారమువల్లను కలిగేరోగాలసంగతిమాత్రమేయున్నది— అధర్వవేదములో పాపరోగముల సంగతి, అనగా అంటువ్యాధులు, క్రిమిజరోగముల సంగతి, వానికి రోగాల చికిత్స చెప్పబడినది— గాంధర్వ గారుడ విద్యలు మతసంబంధములగు తంత్రములలో మాటుపడిపోయినవి. వాటిని ఉద్ధరించవలసియున్నది—

లాభకరమైన పనులు నేర్చుకొనుటకు అవకాశములు

మ-షు-వ- నిజాం స్టేట్ రైల్వే జనరల్ మేనేజర్ గారు మాకుపంపించినఒకపత్రములో సామాన్యమైన మెట్రిక్యులేషనువరకు చదివినవారు విమానాలునడుపుపనులను, మెకానిక్కుపనులను, మిడిల్ వరకు పరీక్ష అయినవారలు కంచరపని, మోల్డురుపని టర్నర్లపని మున్నగువాటిని నేర్చుకొనుటకు ఇపుడుకలిగిన అవకాశాలు తెల్పబడినవి.

విమానాలు నడిపేపని నేర్చుకొని అధికారులుగా పోయేవారికి నెలకు ౧౫౦ రూ. లనుండి రూ ౫౦౦ల వరకు జీతములుండును. దీనికిగాను ఒకసివిలియన్ కేంద్రంలో ౭ నెలలశిక్షణము (జీతము రు ౧౦౦)-౨. లాహోరులోని ప్రాథమిక శిక్షణాలయములో ౩ వారాలశిక్షణము (జీతంరూ ౧౩౫), హైదరాబాదు-దక్కన్లో గాని జోధపురంలోగాని యలిమెంటరీఫ్లయింగ్ ట్రెయినింగు స్కూలులో ౩ నెలలశిక్షణము (జీతము రూ ౧౩౫ లు)

౪. అంబాలాలో ఇంటర్మీడియేటు ట్రెయినింగుస్కూలులో శిక్షణము ౩ నెలలు (జీతమురూ ౪౫౦,) ౫. అంబాలాలోని అడ్వాన్సు ట్రెయినింగుస్కూలులో శిక్షణము ౩ నెలలు (జీతము రూ ౪౫౦)-ఏర్పాటుఅయియున్నది- ఈపనులలోచేరదలచినవారలు హైదరాబాదులోని గౌ॥ రెసిడెంటుగారికార్యదర్శికి దరఖాస్తు పంపుకొనవలెను

మెకానిక్కులు

విమానాల మెకానిక్కులు కాదలచినవారలు కాచిగూడేములో టెక్నికల్ ట్రెయినింగు సెంటరు కార్యదర్శికి దరఖాస్తు పంపుకొనవచ్చును. ఈ పని నేర్చుకొనుటకు మొదట ౬ నెలలనుండి ౧౨ నెలలు ఆ సెంటరులో ఏర్పాటుచేయబడినది. ఈ కాలంలో నెలకు ౧౫ రూ.లు ఇత్తురు. తర్వాత మంచివారలను ఏరి అంబాలాకు శిక్షణకై పంపింతురు. అక్కడవారికి కల్దారురూ ౩౦లు నెలజీతమున్ను, భోజనం, ఉండేటానికివసతి ఉచితంగాను లభించును. అక్కడపాస్ అయినతర్వాత వానికి వారి కొలదిమూరంలనుండి ౭౦ రూ.ల నెలజీతముదరకు దొరకవచ్చును, భోజనం,ఇల్లు ఉచితంగా దొరకును. ఇంకను నెల ౧౫౦రూ ౩౦౦ల జీతంగలవారంటు ఆఫీసరువరకు అదృష్టంపొందే అవకాశమున్నది-

ఆర్టిజానులు

కంచరిపనిమున్నగునవి నేర్చుకొనుటకు ౧౨ నెలలు పైచెప్పినకాచిగూడెకేంద్రమందే ఏర్పాటుగలదు. నేర్చుకొనేటప్పుడు నెలకి ౧౫ రూలు ఇవ్వబడును. ౬ నెలలతర్వాతవారలపని బాగున్నచో తక్కినవారి నెలలకు నెలకి మరి రూ ౨౫ లు ఇవ్వబడును— ఈపనులు నేర్చుకొనదలచినవారలుకూడ కాచిగూడెంకేంద్రపు కార్యదర్శికే దరఖాస్తు పంపుకొనవలెను—

పని నేర్చుకొన్నవారలు ఈసంస్థానంలోగాని, బయటగాని ఎక్కడనయినను పని చేయవచ్చును— ఈసంస్థానంలోనైనచో, స్టేట్ రైల్వేలోగాని, స్థానిక పరిశ్రమలలోగాని చేరవచ్చును—

లండనులో జర్మను గూఢచారునికి మరణదండన

జోసఫ్ జాకొబ్బ అను జర్మను జాతీయుడగు గూఢచారుని ఆగస్టు ౧౫ వ తేదీ ఉదయం లండనులో దేశద్రోహపు నేరముక్రింద తుపాకితో కాల్చి చంపబడెను- ఇతడు నేరము చేసినట్లు సైనికాధికారులు నిర్ణయించినారు, ఇతడు ఒక జర్మను విమానంలోనుండి పారషూటు సాధనంతో హోంకౌంటీస్ ప్రాంతంలోదిగినప్పుడు హోంగార్డులు అతనిని పట్టుకొనిరి-అతడు సాధారణమైనదుస్తులుధరించి వాటిపైఒక ఉక్కుప్రాణము ధరించియుండెను-అతనివద్ద ఒక వైర్లెస్ట్రాన్స్మిటరు, రిసీవరుకూడ ఉండెను-ఇంగ్లీషు నాణ్యెములలో చాలడబ్బు, అత్యవసరమైనపుడు కావలసినఆహారము కొంత ఉండెను. అతని పారషూటును, సామానును భూమిక్రింద దాచుకొనుటకు అతనివద్ద ఒకచిన్న పారయుండెను-శత్రుగూఢచారులను బ్రిటనులో ఇంతవరకు ఉరితీయుచుండిరి. తుపాకితో కాల్చిచంపుటకిదియే మొదటిసారి.

లార్డు హాలిఫాక్సుగారిని వదలుకొందురా?

బ్రిటిషు వారికి నేడు అమెరికావారి అభిప్రాయము తక్కినఅన్నిటికంటె ముఖ్యమైనది- అమెరీకా గారు భారతదేశమునకు సెక్రెటరీఆఫ్ స్టేట్ అయినదిమొదలుకొని ఇంతవరకు భారతదేశములోని రాజకీయ ప్రతిష్టంభనమును తొలగించివేయుటకు ఏమియు చేతకాకపోవుట చాల విచారకరముగనున్నది—దీనివల్ల అమెరికా ప్రజాభిప్రాయమునకు చాలఆందోళనగానున్నది—అమెరికాప్రధాననగరమగు వాషింగ్టనులో ఇప్పుడు బ్రిటిషుప్రభుత్వపు రాయబారిగానున్న లార్డుహాలిఫాక్సు గారు అమెరికాలో అడుగుపెట్టినచోటల్లెల్ల ప్రజలసభలందు భారతదేశములోని ప్రతిష్టంభనమును గూర్చి తీక్ష్ణాలోచనలను తెల్పుచున్నారు- అందువల్ల హాలిఫాక్సు గారిని ఉద్యోగమునుండి విరమింపజేయుటయే ఉపాయమని బ్రిటిషుప్రభుత్వమునకు అనిపించుచున్నది.

శ్రీ నిజాం రాష్ట్ర యాదవ యువజన సంఘము (హైదరాబాదు)

ద్వితీయ వార్షికోత్సవము

పై సంఘముయొక్క ద్వితీయవార్షికోత్సవము హైదరాబాదునందలి రాజా ప్రతాపగిరిబంగళాలో శ్రీయుత ఎం- గోవిందరాజుయాదవ, బి.ఏ. గారియధ్యక్షతక్రింద శ్రీకృష్ణజన్మోత్సవముతో పాటు జరిగెను-౧౧-౮-౪౧ రాత్రి శ్రీకృష్ణ పూజాదికాలక్షేపములు జరిగినతర్వాత శ్రీకృష్ణ చరిత్రనుగూర్చియు, భగవద్గీతసందేశమునుగూర్చియు యాదవులవిద్యుక్తమునుగూర్చియు ఉపన్యాసాలు జరిగెను— తరువాత యువజన వార్షికోత్సవమారంభమయ్యెను— గోదబాలకృష్ణయ్య యాదవ గారు వార్షికోత్సవప్రారంభోపన్యాసము జరిపిరి-శ్రీ బి-కృష్ణస్వామియాదవ గారు ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసమును జదివిరి- వారు యీనాటియాదవులదుస్థితిని పూర్వమువారియౌన్నత్యమునుచర్చించి,యాదవులెల్లరేకీభవించి జాత్యున్నతికై కృషి చేయవలెనని చెప్పిరి- తరువాత అధ్యక్షులగు శ్రీయుతగోవిందరాజుయాదవ గారు మాట్లాడిరి-బాలబాలికల వసతిగృహాలుస్థాపించుట మున్నగుతీర్మానాల తర్వాత కొత్తఎన్నికలు జరిగెను-గోవిందరాజా గారు అధ్యక్షులుగాను బట్టుస్వామి కార్యదర్శి గారు ఎన్నుకొనబడిరి-

మధిర తాలూకాఅనావృష్టి

మధిర, ౨౧-౮-౪౧

ఇంతవరకువర్షములులేవు. ప్రజాసపైరులుయెండిపోవుచున్నవి- అరికొస్తుచేయుటకు చెరువులలో నీళ్లులేవు- తాలూకాకాంగ్రెసుసంఘమునకు పల్లెలనుంచి అనేకపోస్టలువచ్చినవి- అనేకమంది తమబాధలనువినిపించిరి పనులులేవు కాటకమువచ్చినదిఅని సర్కారువారు ప్రకటించి పనులు కూలీలకుచూపించకున్న బహుకష్టతరమగు నవార్తలు వినవలసివచ్చును- మామధిరతహసీలుదారుసాహెబుగారు ప్రతిగ్రామంతిరుగుచు కొంతవరకుకార్లతో రైతులతో కూలీలకు సహాకారముచేయించుచున్నారు- వైరాప్రాజెక్టు ముప్పైగ్రామములనుంచి రిపోర్టులువచ్చినవి- ఈకరువుబాధయిట్లుండ కావి పిల్లకాల్వలపన్ను కగయిరాలవారు బాధపడుచున్నామని వ్రాసిరి-శ్రీవారికి నివేదించవలెనది-

మిరియాల నారాయణగుప్త

౧ సంవత్సరము చందా ౬ రూపాయలు
౬ నెలలకు ३ రూ.
బ్రిటిష్ ఇండియాలో సం॥చందా ౭-౮-౦
పాతపత్రికలకు వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only Popular Paper That reaches The masses In the Dominions Best Medium for Advertisement

Volume 16 **Hyderabad-Dn** **Monday 1st September 1941** **Number 34**

అనావృష్టి బాధితులకు ప్రభుత్వ సహాయము

నిజాంరాష్ట్రములో ఆయా ప్రదేశములలోను, ఎక్కువగా తెలంగాణాలోను కరవుపరిస్థితులురా వచ్చునని ను.ఘ.న. నిజాంప్రభుత్వమువారు భయపడుచున్నారు. అతివృష్టిపంట చాలాక్షీణముగానుండగలదని భయపడుచున్నారు. [illegible] ప్రభుత్వము వారు [illegible] అవసరమగు ఏర్పాటులు చేయుటకు ప్రభుత్వము వారు నిర్ణయించినారు. అవి ఏర్పాటుల వివరములు క్రింద తెలుపబడుచున్నవి.

నల్లగొండ, వరంగల్లు, రాయచూరు, [illegible] గుల్బర్గా జిల్లాలలో [illegible]

[illegible]

[illegible]

ఆడవులలోనుండి [illegible]

[illegible]

వ్యవసాయకులకు [illegible]

[illegible] ఇప్పించబడినవి- ధాన్యముల ధరలు హెచ్చుచున్నవి. ప్రభుత్వమువారు ధాన్యపువర్తకులను ధాన్యమును ఎగుమతిచేయకుండ స్థానికముగానే [illegible] చర్యలుగైకొనుచున్నారు- అప్పటికిని ధరలు హెచ్చుచున్నచో, అసాధారణలాభములను వర్తకులుపొందకుండ ప్రభుత్వమువారు చర్యగైకొనవలసియుండును.

కటువుపరిస్థితులు ఇప్పట్లో దుర్భరమగునని గాని, క్షామపరిస్థితులేర్పడునని గాని ప్రభుత్వము వారుభయపడుటలేదు. [illegible] అటువంటి పరిస్థితులేర్పడినచో వ్యవసాయకులు తమ [illegible] చిన్న నిర్మాణకార్యములను ప్రభుత్వమువారు సాగించవలసియుండునని [illegible] ప్రభుత్వమువారు [illegible]



నవాబ్ సర్ మ॥ అహమ్మద్ సయీద్ ఖాన్ గారు (ఛత్తారినవాబు) హైద్రాబాదు రాష్ట్రపు నూతన ప్రధానమంత్రిగారు

కొలనుపాక సభ

కొలనుపాకలో ౨౭ తేదీ [illegible] నవాబు యామీన్‌జంగు బ॥ గారి అధ్యక్షతలో మితపాన సంఘసభ జరుగును. ఆసభలో శ్రీయుతు [illegible] హనుమంతరావు, కొండా వెంకటరంగారెడ్డి, రావాడ సత్యనారాయణ, [illegible] గారలు మాట్లాడెదరు.

మున్నూరాపుల సభ

హైద్రాబాదు రాష్ట్రమున్నూరాపుల వార్షిక సభ [illegible] రాజాధరంకరణమంత్రిగారి అధ్యక్షతలో [illegible] జరుగనున్నది-

పబ్లిక్ టెలిఫోన్

సికింద్రాబాదు రైల్వేస్టేషనులో టెలిఫోన్ నంబర్ ౨౮౮౮ ఏర్పాటైంది-దానివల్ల ప్రజలకు చాలాసౌకర్యము ఏర్పడినది-ఇదేవిధంగా హైద్రాబాదు స్టేషనులోను ఏర్పాటు చేయుచున్నారని తెలియవచ్చినది.

జాతరలు ఉరుసులు

సెప్టెంబరు 1941

ఈక్రింది యాత్రలకేగు యాత్రికుల సౌకర్యమునకు రైలుబండ్లకు అదనముగా పెట్టెలు ఏర్పాటును మరియు రైలుకారులనుగూడ వేయబడును.

- నిజామాబాదులో జాండాజాతర 3నుండి 6 సెప్టెంబరు 1941 వరకు.
- ఖైరతాబాదులో మరియమ్మ పండుగ 8 సెప్టెంబరు 1941
- హైద్రాబాదునందలి పహాడ్‌షరీఫ్‌మీద హజరత్ బాబాషరఫుద్దీన్ ఉరుసు 9 నుండి 15 సెప్టెంబరు 1941 వరకు. (13 వ తారీకున చేరగాం మరియు 14 తారీకున బానే చేరగాం)
- మార్కెట్ రోడ్డువద్ద మంజెలగాం రామనాథ్ పాల్జీ ఉత్సవము 9 మొదలు 14 సెప్టెంబరు 1941 వరకు
- జహీరాబాదు మీదుగా తుల్జాపూరునందు శ్రీకాళికాదేవి ఉత్సవము 22 సెప్టెంబరు నుండి 8 అక్టోబరు 1941 వరకు
- సికింద్రాబాదులో దసరాపండుగ ౬ 30 సెప్టెంబరు 1941

యాత్రికులకు సంబంధించిన స్టేషనులలో భోజన సదుపాయములు చేయబడును.

వివరములకు:-

చీఫ్‌కమర్షియల్ మేనేజరు
ను. ఘ. వ. నిజాంస్టేట్ రైల్వే
సికింద్రాబాదు

సర్ అక్బర్ హైదరీగారి వీడ్కోలుసభలు

[illegible]

[illegible] "[illegible]"

[illegible]

[illegible]

[illegible]

[illegible]

సికింద్రాబాదు డిస్ట్రిక్ట్ మునసబ్ కోర్టులో

స్మాల్‌కాజ్ సూట్ నెం. 321 ఆఫ్ 1941

[illegible]

(సీల్డర్)

[illegible] సం. ర. రంగాచారి M. A. LL. B [illegible]

30-9-1941

[illegible]

నిజాం ప్రభువుగారికి బిరుదు

[illegible] కారణం.

దేవల్ సర్కసువారి సహాయం

రైల్వేవారు ఏర్పాటుచేసిన యుద్ధసహాయనిధికిగాను దేవల్ సర్కసువారు సికింద్రాబాదులో [illegible] ఇచ్చినారు.

టాకీని షేధము

[illegible] హైద్రాబాదు రాష్ట్రములో నిషేధింపబడింది.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L.